# విశాల భారతి

తెలుగు దినపత్రిక

20-12-2025

www.vishalabharati.com
epaper.vishalabharati.com

శనివారం, హైదరాబాద్ సంపుటి:3 సంచిక: 350




## సొసైటీ పాలకవర్గాలు రద్దు

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డీసీసీబీ చైర్మన్ పదవులు రద్దు చేసింది
- శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది
- ఐదేళ్ల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరితోనే ముగిసింది
- గల ప్రభుత్వం వీరి పదవీకాలాన్ని మరో ఆరు నెలల పొడిగించింది
- ఇటీవలే ప్రభుత్వం జాయింట్ కలెక్టర్ పదవిని కూడా రద్దు చేసింది

03

## నైనీలో థర్మల్ పవర్ ప్లాంట్



- డిప్యూటీ సీఎం భట్టి, ఒడిశా సీఎం మోహన్‌తో భేటీ అయ్యారు
- ఒడిశాలోని నైనీ వద్ద థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుపై చర్చించారు
- ప్లాంట్ ఏర్పాటు చేస్తే రవాణా ఖర్చులు తగ్గుతాయని వెల్లడించారు
- అనుమతులు వంటి అంశాలపై అధికారుల బృందం అధ్యయనం
- ప్రత్యేక బృందం త్వరలోనే నైనీ ప్రాంతాన్ని సందర్శిస్తుందన్నారు
- ప్లాంట్ ఏర్పాటుపై తదుపరి నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


సింగరేణి సంస్థకు కేటాయించిన ఒడిశా లోని నైనీ కోల్ బ్లాక్ పిట్ హెడ్ వద్ద థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ ప్రతిపాదనపై చర్చించేందుకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంజీతో హైదరాబాద్‌లోని బేగంపేటలో గల ఓ హోటల్‌లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. నైనీ బొగ్గు గని వద్దే థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుందని, దీనికి సంబంధించిన సాధ్యసాధ్యాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ఇంధన శాఖ అధికారుల ప్రత్యేక బృందం త్వరలోనే నైనీ ప్రాంతాన్ని సందర్శిస్తుందని ఒడిశా సీఎంకు వివరించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నైనీ కోల్ బ్లాక్ వద్ద క్షేత్రస్థాయి పరిస్థితులు, నీటి లభ్యత, పర్యావరణ అనుమతులు వంటి అంశాలపై అధికారుల బృందం అధ్యయనం చేసి అంచనాలను రూపొందిస్తుందని భట్టి తెలిపారు. ఆ బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం ప్లాంట్ ఏర్పాటుపై తదుపరి నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

మిగతా 2లో..




# సర్ ఎసరు.. లక్షల్లో ఓట్ల తొలగింపు

## తమిళనాడులో 97 లక్షల మంది ఓటర్లను తొలగించారు



- ప్రస్తుతం 5.43 కోట్ల మంది ఓటర్లు మిగిలారు
- స్టాలిన్ నియోజకవర్గంలో లక్ష ఓట్లు తొలగించింది
- కోయంబత్తూర్ జిల్లాలో భారీగా ఓట్ల తొలగింపులు జరిగాయి
- ఎలక్షన్ కమిషన్ ఏకంగా 6.5 లక్షల ఓట్లను తొలగించింది
- గుజరాత్‌లో 73.73 లక్షల ఓట్లను తొలగించింది ఈసీ
- ఎస్ఐఆర్ తర్వాత గుజరాత్ ఓటర్ల సంఖ్య 4.34 కోట్లకు తగ్గింది

**విశాలభారతి, నేషనల్:**

ఇంటెన్సివ్ రివిజన్ తర్వాత ముసాయిదా ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 97 లక్షల మంది ఓటర్లను తొలగించారు. 66,44,881 మంది ఓటర్లు బదిలీ అయినట్లుగా, 3,39,278 మంది ఓటర్లు పలు ప్రదేశాల్లో నమోదు చేసుకున్నట్లుగా, మరో 26,94,672 మంది ఓటర్లు మరణించినట్లుగా తాజా జాబితాలో పేర్కొంది కాగా, 2025 అక్టోబర్ 27 నాటికి తమిళనాడులో 6.41 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అయితే ఇంటెన్సివ్ రివిజన్ ' ప్రక్రియలో 97 లక్షల మందికిపైగా ఓటర్లను తొలగించడంతో ప్రస్తుతం 5.43 కోట్ల మంది ఓటర్లు మిగిలారు. వీరిలో 2.66 కోట్ల మంది పురుషులు, 2.77 కోట్ల మంది మహిళలు, 7,191 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. శుక్రవారం ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడంతో నేటి నుంచి జనవరి 18 వరకు వీటిలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు తెలపడానికి ఓటర్లకు అవకాశం ఇవ్వనుంది ఎన్నికల సంఘం. కాగా, తమిళనాడులో ఏకంగా మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్యలో 15.18 శాతం ఓట్లు తొలగింపునకు గురయ్యాయి. మరోవైపు, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా రాజధాని చెన్నైలో అత్యధికంగా 14.25 లక్షల మంది ఓటర్లను తొలగించారు.

మిగతా 3లో..

## ప్రభాకర్ రావు కస్టడీ పొడిగింపు



- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది
- ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం పొడిగింపు
- డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీం అనుమతి
- మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది
- సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది
- కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు

02

## మంత్రిని కాబోతున్నా..!

- రాజకీయాల్లో అందరి కళ్లు ఖాళీ మంత్రి పదవుల పైనే పట్టాయి
- ఈ క్రమంలో రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి
- తన పట్ల అదృష్టం తలుపు తడితే త్వరలోనే మంత్రి అవుతానన్నాడు
- గ్రీన్ సిగ్నల్ వచ్చిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి
- ఇచ్చిన మాట ప్రకారం తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు
- రాజగోపాల్ రెడ్డి మొదటి నుంచీ ఈ పదవిపై ఆశలు పెట్టుకున్నారు
- కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి టార్గెట్‌గా కీలక వ్యాఖ్యలు చేశారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి కళ్లూ ఆ రెండు ఖాళీ మంత్రి పదవుల పైనే ఉన్నాయి. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. తన పట్ల అదృష్టం తలుపు

మిగతా 3లో..

# తేల్చుకుందాం రా..



### సిరిసిల్లలో సర్పంచ్‌ల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు

- 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలి
- దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని కెటిఅర్ అన్నారు
- సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చడంలో సిద్ధహస్తుడని పేర్కొన్నారు
- కాంగ్రెస్ 66 శాతం గెలిచిందని సీఎం గొప్పలు చెబుతున్నారు
- నిజంగానే 66 శాతం ప్రజాధరణ ఉంటే నా సవాల్ స్వీకరించండి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ సవాల్ విశిరారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వెంట ఉన్నరని చెప్పుకుంటున్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే, నైతికత ఉంటే బీఆర్ఎస్ నుంచి అక్రమంగా చేర్చుకున్న 10 మంది ఎమ్మెల్యేలతో తక్షణమే రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) బహిరంగ సవాల్ విసిరారు. అప్పుడు ప్రజలు ఏవైపుఉన్నారో నిర్ణయిస్తారని, దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని కెటిఅర్ అన్నారు. శుక్రవారం సిరిసిల్లలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌ల ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

మిగతా 2లో..

## 41మంది మావోయిస్టుల సరెండర్

- భారీగా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు
- 41 మంది డీజీపీ శివధర్ రెడ్డి ముందు సరెండర్ అయ్యారు
- 24 ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు
- లొంగిపోయిన 41 మందిలో ఇద్దరు తెలంగాణ వారని వెల్లడించారు
- 24 ఏళ్లుగా అండర్ గ్రౌండ్‌లో రవి లొంగిపోయారని అన్నారు
- కోటి 47 లక్షల రివార్డ్ అందిస్తున్నామని డీజీపీ ప్రకటించారు
- కొన్ని రోజులగా బడే చొక్కారావు అదుపులో ఉన్నట్టు వార్తలు

02

## 'హృదయాన్ని తాకే కథలు చెప్పండి'

### హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కార్యక్రమం

- ముఖ్య అతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు
- దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ నిలవాలన్నారు
- ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు
- హైదరాబాద్ అంటేనే సినిమాగా మంచి పేరుగాంచిందన్నారు
- కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి
- యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలని పేర్కొన్నారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు నగరంలో జరిగిన హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. గౌరవ అతిథిగా పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచిందన్నారు. దేశం నలుమూలల నుంచి

మిగతా 2లో..




# 'హృదయాన్ని తాకే కథలు చెప్పండి'

(మొదటిపేజీ తరువాయి)

ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి.. తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు కోమటిరెడ్డి. ఈ రోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్‌స్‌తోనే మొదలు పెట్టారని గుర్తు చేశారు మంత్రి. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఒక విషయం స్పష్టంగా చెప్తున్నానని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారాయన. 'మంచి టాలెంట్‌కు అవకాశం రావాలి.. యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి.. వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి.. అదే మా ప్రభుత్వ ఆలోచన.' అని ఉద్ఘాటించారు మంత్రి కోమటిరెడ్డి. తమ లక్ష్యం చాలా సింపుల్ అని.. దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలన్నారు. ఈ ఫెస్టివల్‌లో నార్త్ ఈస్ట్ రాష్ట్రాల ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం ఎంతో ప్రశంసనీయం. ఇది నిజంగా "మినీ ఇండియా"గా హైదరాబాద్‌ను ప్రతిబింబిస్తోందని అన్నారు. అవార్డు వచ్చినా రాకపోయినా ప్రతి ఫిల్మ్ మేకర్ కథకు విలువ ఉంది. ధైర్యంగా, హృదయాన్ని తాకే కథలు చెప్పండి. ముందుకు సాగండని సూచించారు.







సినిమా రంగానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. తెలుగు సినిమాలు హాలీవుడ్ తో పోటీపడి ఆస్కార్ అవార్డులు సాధించాయని వివరించారు. ప్రపంచ ప్రఖ్యాత స్టూడియోలు, నిర్మాణ వసతులు హైదరాబాదులో ఉన్నాయని పేర్కొన్నారు. సినిమా నిర్మాణానికి తెలంగాణను మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈశాన్య భారత సినిమాలు తీసేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. 'అనుమతులు ఈజీగా ఉండాలి. సదుపాయాలు బాగుండాలి. అందుకోసం ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోంది. ఈ ఫెస్టివల్‌లో నాకు ప్రత్యేకంగా నచ్చిన విషయం ఒకటి ఉంది. నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం. ఎనిమిది రాష్ట్రాల కథలు ఇక్కడ మనం చూస్తున్నాం. హైదరాబాద్ అంటే మినీ ఇండియా. ఇలాంటి కార్యక్రమాలు మన దేశాన్ని ఇంకా దగ్గర చేస్తాయి. ఇక్కడ ఉన్న ప్రతి ఫిల్మ్ మేకర్‌కు నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. అవార్డు వచ్చినా రాకపోయినా.. మీ కథకి విలువ ఉంది. 1520 నిమిషాల షార్ట్ ఫిల్మ్ కూడా మనసులను తాకగలదు. ధైర్యంగా కొత్త కథలు చెప్పండి. ముందుకు వెళ్లండి.' అంటూ యువ ఫిల్మ్ మేకర్స్‌లో ఉత్తేజాన్ని నింపారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. కాగా, ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ ఎండీ సీహెచ్ ప్రియాంక, నిర్వాహకులు ఉమా మహేశ్వరరావు, ఇతర ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# తేల్చుకుందాం రా..



(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను, ఫిరాయింపు ఎమ్మెల్యేల ద్వంద్వ వైఖరిని కేటీఆర్ తనదైన శైలిలో కడిగిపారేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మార్చడంలో సిద్ధహస్తుడని కేటీఆర్ విమర్శించారు. "నిన్న హైదరాబాద్ ప్రెస్ మీట్‌లో రేవంత్ రెడ్డి మొదట కాంగ్రెస్ 66 శాతం గెలిచిందని, ఇది ప్రభుత్వంపై ప్రజల ఆశీర్వాదమని గొప్పలు చెప్పారు. కానీ, సరిగ్గా ఐదు నిమిషాలకే మాట మార్చి.. ఇవి స్థానిక అంశాలపై జరిగిన ఎన్నికలని, ప్రభుత్వానికి సంబంధం లేదని తప్పించుకున్నారు. ముఖ్యమంత్రి గారూ.. మీకు నిజంగానే 66 శాతం ప్రజాధరణ ఉంటే, నా సవాల్ స్వీకరించండి. మా పార్టీ నుంచి మీరు సంతలో పశువుల్లా ఎత్తుకెళ్లిన ఆ పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి. అప్పుడు ప్రజలే చెప్తారు ఎవరి శాతం ఎంతో.. ఎవరి బతుకెంతో.. ఎవరి సత్తా ఎంతో ప్రజాక్షేత్రంలోనే తేలిపోతుంది" అని కేటీఆర్ గర్జించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపై కేటీఆర్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మంత్రులుగా, స్పీకర్‌లుగా పనిచేసిన కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి వంటి వారు కేవలం 'గడ్డిపోచ' లాంటి పదవుల కోసం ఇంతలా దిగజారి వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. "బయట కాంగ్రెస్‌లో చేరామని మైకుల్లో ప్రగల్భాలు పలికి, రాహుల్ గాంధీ కండువా కప్పారని చెప్పుకున్న ఈ పెద్ద మనుషులు.. ఇప్పుడు స్పీకర్ విచారణలో మాత్రం తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. పదవుల కోసం సూరు పట్టుకొని గబ్బిలాల్లా వేలాడుతున్న వీరి బతుకులు పూర్తిగా ఆగమైపోయాయి" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఒత్తిడితో స్పీకర్ కూడా ఆధారాలను పక్కన పెట్టి అబద్ధాలు చెప్పాల్సిన దుస్థితికి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట కాంగ్రెస్‌లో చేరామని చెప్పి, స్పీకర్ ముంగట పోయి తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నామని పచ్చి అబద్ధాలు చెప్తున్నారన్నారు. అటలో అంపైర్ గా ఉండాల్సిన స్పీకర్ కూడా తాము ఇచ్చిన ఆధారాలు పక్కన పెట్టి ముఖ్యమంత్రి చెప్పినట్టు అబద్ధాలు ఆడక తప్పని పరిస్థితుల్లోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి సంతలో పశువుల్లా ఎత్తుకెళ్లారని, ఇక ఆ 10 మంది ఎమ్మెల్యేల బతుకు పూర్తిగా ఆగమైపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతులను, మహిళలను, బీసీలను మోసం చేసినందుకే ఈ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికార యంత్రాంగాన్ని, పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మాత్రం గులాబీ జెండా వైపే నిలిచారని స్పష్టం చేశారు. "సిరిసిల్లలో 117 పంచాయతీలకు గాను 80 చోట్ల బీఆర్ఎస్ గెలవడమే దీనికి నిదర్శనం. ముఖ్యమంత్రి, మంత్రులు జిల్లాలు తిరిగినా, బెదిరించినా ప్రజలు మాత్రం కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు. పల్లెలు బాగుపడాలన్నా, అభివృద్ధి జరగాలన్నా కేసీఆర్ నాయకత్వమే శరణ్యమని ప్రజలు మరోసారి తేల్చి చెప్పారు" అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బెదిరింపులకు, ఫోన్ కాల్స్‌కు కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "గెలిచిన వారు, ఓడిపోయిన వారు కలిసి పనిచేయాలి. వచ్చే సంవత్సరంలో కొత్తగా సభ్యత్వ నమోదు, గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేసుకుంటాం. పాత తరం అనుభవం, కొత్త రక్తం కలిసేలా చాకుల్లాంటి పిల్లలతో కమిటీలు వేసి పార్టీని మరింత బలోపేతం చేస్తాం" అని ప్రకటించారు. రాబోయే జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో కూడా ఇదే ప్రభంజనం కొనసాగిస్తామని ఆయన పిలుపునిచ్చారు.

## సి.పి.ఐ. (ఎంఎల్ )మాస్ లైన్ కార్యాలయం ప్రారంభం

**తిరుమలగిరి, విశాలభారతి :** శుక్రవారం రోజున తిరుమలగిరి మండల కేంద్రంలో అమరుడు కామ్రేడ్ పొట్ల రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం పేరుతో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, జిల్లాలో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మాత్రమేనని అన్నారు. పీడి .ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎం సి పి ఐ (యు )డివిజన్ కార్యదర్శి నల్లగిరి రమేష్, బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు వంగరి బ్రహ్మము , సీనియర్ పాత్రికేయులు బైరబోయిన వెంకన్న, చాంద్ పాషా హాజరై తమ తమ సందేశాలను వినిపించారు.ఈ కార్యక్రమంలోనే మాచిరెడ్డిపల్లి గ్రామస్తులు




ఈదుల రామచంద్రు, ఈదుల ఉప్పలయ్యలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేయడం జరిగింది. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు కందుకూరి కొండయ్య, నాయకులు ఈదుల యాదగిరి, ఎం జానీ, కందుకూరి రవి, ఎండి జానీ బేగం, చాగంటి నరసక్క, దాసరి లక్ష్మి, ఈదుల రవి, కుమారి, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమం



**కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి**

**నిజామాబాద్, విశాలభారతి:**

వివిధ కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం ప్రభుత్వం కల్పించిన మూడు నెలల ప్రత్యేక కార్యక్రమం ' మీ డబ్బు - మీ హక్కు' లో భాగంగా ఈ నెల (డిసెంబర్) 20న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో జిల్లా స్థాయి శిబిరం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు - మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థిక పరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి 2025 అక్టోబర్ 4న గుజరాత్ లోని గాంధీనగర్ లో జాతీయస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇది 2025 అక్టోబర్ 01 నుండి 2025 డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని చెప్పారు. క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్స్, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో శిబిరం జరుగుతుందని, క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్స్ సంస్థ, శిబిరంలోని దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్.బి.ఐ ఉద్గమ్ వెబ్ సైట్ (http://udgam.rbi.org.in) ద్వారా పొందవచ్చని తెలిపారు.

# ప్రభాకర్ రావు కస్టడీ పొడిగింపు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. కాగా.. గురువారం ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే. అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది.



కాగా.. కొత్త సిట్ ఏర్పాటుతో ట్యాపింగ్ కేసు మరింత వేగవంతంగా విచారణ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. సీపీ సజ్జనార్‌తో పాటు రామగుండం సీపీ ఆంబరి కిషోర్ జా కూడా సిట్‌లో ఉన్నారు. గతంలో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్ధిపేట సీపీ విజయ్ కుమార్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మాదాపూర్ డీసీపీ రితి రాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డితో పాటు రవీందర్, వెంకట గిరి, కేఎస్ రావు, శ్రీధర్, నాగేందర్ రావుతో కొత్త సిట్ ఏర్పాటు అయ్యింది.

సిట్ విచారణలో.. కీలక నిందితుడు ప్రభాకర్ రావు నోరు విప్పలేదు. కీలక సమాచారం ఏదీ ఇవ్వలేదని సిట్ తెలిపింది. అధికారుల ఆదేశాలతో.. అంతా రూల్స్ ప్రకారమే చేశానని చెప్పినట్లు తెలుస్తోంది. రాజకీయ నేతలు, వ్యాపారస్తులు, జర్నలిస్టుల ఫోన్ల ట్యాపింగ్‌పై ప్రభాకర్ రావు స్పష్టత ఇవ్వలేదు. రివ్యూ కమిటీ అనుమతితోనే ట్యాపింగ్ జరిగిందని సమాధానమిచ్చారు. హార్డ్ డిస్కుల ధ్వంసం కూడా నిబంధనల ప్రకారమే చేశానన్నారు. ఈమెయిల్, క్లౌడ్ డేటాలో వ్యక్తిగత సమాచారం మాత్రమే డిలీట్ అయిందని తెలిపారు. ట్యాపింగ్ డివైజ్‌లు అమెరికాలోనే మరిచిపోయానని తెలిపారు.

కానీ.. అసలు సూత్రధారులపై సమాచారం ఇవ్వలేదు. దాంతో.. దర్యాప్తు ముందుకు కదల్లేదు. పైగా.. ప్రభాకర్ రావు తన వాంగ్మూలంలో చెప్పిన ఉన్నతాధికారులను విచారించేందుకు అవాంతరాలు ఎదురవడంతో.. ఈ కేసు విచారిస్తున్న సిట్ టీమ్ ముందుకెళ్లలేకపోయిందనే విమర్శలు వచ్చాయి. వారిని విచారిస్తే గానీ.. కేసు దర్యాప్తు కొలిక్కి రాదనే అభిప్రాయాలు వ్యక్తమైనా.. ఇన్నాళ్లూ ఆ దిశగా అడుగులు పడలేదు. ఈ వ్యవహారం వెనుక.. అప్పటి ప్రభుత్వంలోని కీలక నేతలున్నా.. ఆధారాల్ని ధ్వంసం చేశామనే ధీమాతోనే ప్రభాకర్ రావు వాస్తవాలను చెప్పడం లేదని అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే.. మరింత లోతుగా విచారించేందుకు.. ఉన్నతాధికారులు, నాయకుల గుట్టు విప్పేందుకే.. సిట్ ఏర్పాటు చేశారనే వాదన వినిపిస్తోంది.

మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ప్రభాకర్ రావుకు మరో షాక్ తగిలింది. సిట్ దర్యాప్తునకు సహకరించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆయన కస్టడీని డిసెంబర్ 25 దాకా పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభాకర్ రావు కస్టడీ ఇంటరాగేషన్ స్టేటస్ రిపోర్టును పోలీసులు కోర్టుకు సమర్పించారు. ఆయన విచారణకు ఏమాత్రం సహకరించలేదని.. ఇంకొన్ని రోజులు విచారణ జరిపేందుకు.. కస్టడీ పొడిగించాలని.. ప్రభుత్వం తరపు లాయర్లు కోరారు. ఇందుకు ఏకీభవించిన ధర్మాసనం ప్రభాకర్ రావు కస్టడీని వారం పొడిగించింది. ఆ మరుసటి రోజే.. ఆయన్ని విడుదల చేయాలని సిట్‌ను ఆదేశించింది. ఈ సమయంలో.. తదుపరి విచారణ దాకా.. ప్రభాకర్ రావు విషయంలో ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. తదుపరి విచారణను.. జనవరి 16కు వాయిదా వేసింది. అయితే.. ఇన్నాళ్లూ తేల్చనిది.. ఈ నెల రోజుల్లో కొత్తగా ఏర్పడిన సిట్ ఏం తేల్చబోతోందనేది ఆసక్తి రేపుతోంది.

# నైనీలో థర్మల్ పవర్ ప్లాంట్

(మొదటిపేజీ తరువాయి)

ఈ ప్రతిపాదన పట్ల ఒడిశా సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ విట్టల్, సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్, సింగరేణి డైరెక్టర్లు/అధికారులు సత్యనారాయణ, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మూడు థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులపై విద్యుత్ ఉన్నతాధికారులు సమీక్షించారు. ఇందులో రామగుండం థర్మల్ నిర్మాణం సానుకూలంగానే ఉంటుందని అభిప్రాయపడ్డారు. మక్తల్, పాల్వంచలో థర్మల్ యూనిట్ల ఏర్పాటుపై కొన్ని ఇబ్బందులను గుర్తించారు. ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. త్వరలో ఇందుకు సంబంధించిన నివేదిక ఇస్తామని ఓ ఉన్నతాధికారి తెలిపారు. రాష్ట్రంలో 800 మెగావాట్ల సామర్థ్యంతో రామగుండం, మక్తల్, పాల్వంచలో థర్మల్ యూనిట్ల ఏర్పాటుపై ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. రామగుండం ప్లాంట్‌కు సంబంధించి ఇప్పటికే సమగ్ర నివేదికను రూపొందించగా, మక్తల్, పాల్వంచ ప్లాంట్ల సాధ్యాసాధ్యాలపై కన్సల్టెన్సీని నియమించారు. ఇందుకు సంబంధించి కన్సల్టెన్సీ నివేదిక వచ్చింది. దీనిపై అధికారులు సమీక్ష జరిపారు. మక్తల్‌లో థర్మల్ విద్యుత్ ప్లాంట్ సాధ్యమయ్యేట్టు కన్పించడం లేదు. ఇక్కడకు బొగ్గు చేరవేయడం కష్టమని కన్సల్టెన్సీ పేర్కొంది.



ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించాల్సి ఉంటుందని, రోడ్డు మార్గంలో బొగ్గు చేరవేసేందుకూ అనుకూల పరిస్థితులు లేవని తెలిపింది. భూసేకరణ కూడా కష్టమని, ఎక్కువ వ్యయంతో కూడుకున్నదని స్పష్టంచేసింది. ఇక్కడ థర్మల్ యూనిట్‌కు మెగావాట్‌కు రూ.9-11 కోట్లు అవుతుందని అంచనా వేసింది. దీనివల్ల యూనిట్ విద్యుత్ రూ.10 పైనే ఉంటుందని చెప్పింది.

నిర్మాణ వ్యయానికి చేసే అప్పు, దానిపై వడ్డీ తడిసి మోపెడవుతుందని పేర్కొంది. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు కూడా అంత సానుకూలమైన పరిస్థితులు మక్తల్‌లో లేవని గుర్తించారు. గ్రామీణ ప్రాంతాలు దగ్గర దగ్గరగా ఉండటం వల్ల, వ్యవసాయ భూమి ఉండటం వల్ల అణు విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని కన్సల్టెన్సీ సంస్థ తెలిపింది. పాల్వంచలో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్‌కు భూమి అందుబాటులోనే ఉంది. అయితే, ఇప్పుడున్న ప్లాంట్ నుంచి వచ్చే బూడిదను కొన్ని దశాబ్దాలుగా నిల్వ ఉంచారు. ప్లాంట్ కన్నా బూడిద ఆక్రమించిన స్థలమే ఎక్కువగా ఉంది. దీన్ని వేరే చోట డంప్ చేయాల్సి ఉంటుంది. దీనికి అదనంగా భూమి కొనుగోలు చేయడం తప్ప మరో మార్గం లేదు. పాల్వంచలో ప్రస్తుతం ఉన్న ప్లాంట్లకు అందుతున్న సింగరేణి బొగ్గు సగటు ఉష్ణశక్తి (జీసీవీ) 3600 మాత్రమే ఉంటుంది.

సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించ తలపెట్టిన థర్మల్ యూనిట్‌కు 4 వేలపైనే జీసీవీ బొగ్గు అవసరమని నిపుణులు భావిస్తున్నారు. విదేశీ బొగ్గు దిగుమతి చేసుకుంటే తప్ప ప్లాంట్‌ను నడపలేమని చెబుతున్నారు. దీనికోసం చేసే వ్యయం మెగావాట్‌కు రూ.10 కోట్లు దాటుతుందని చెబుతున్నారు. దీనివల్ల మార్కెట్లో లభించే విద్యుత్ కన్నా రెండు రెట్లు ధర ఎక్కువగా ఉంటుందని, పీక్ అవర్స్‌లో తప్ప ఈ విద్యుత్‌ను వాడటం సాధ్యం కాదని విద్యుత్ ఉన్నతాధికారులు అంటున్నారు. భవిష్యత్ విద్యుత్ డిమాండ్ కోసమే వీటిని ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతుండగా, రాబోయే కాలంలో మార్కెట్లో తక్కువ ధరకే విద్యుత్ లభిస్తుందని కేంద్ర విద్యుత్ సంస్థ చెబుతోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టాలనుకున్న ప్లాంట్లపై సాధ్యాసాధ్యాల నివేదికలు వ్యతిరేకంగా వచ్చాయి. దీంతో నిర్మాణంపై ప్రభుత్వం ఎలా ముందుకు వెళ్తుందనేది సందేహాస్పదంగా ఉంది. అత్యధిక వ్యయంతో చేపడితే విద్యుత్ కొనుగోలుకు డిస్కమ్‌లు ముందుకొచ్చే పరిస్థితి ఉండదు.

## 41మంది మావోయిస్టుల సరెండర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


తెలంగాణలో భారీగా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దాదాపు 41 మంది మావోయిస్టులు శుక్రవారం డీజీపీ శివధర్ రెడ్డి ముందు సరెండర్ అయ్యారు. మావోయిస్టులు లొంగిపోవడంపై డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. 24 ఆయుధాలతో 41 మంది మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు తెలిపారు. ఏకే47లు 3, ఎల్ఎమ్‌జీ 1, ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు 5, ఇన్సాస్ రైఫిళ్ళు 7, బీజీఎల్ గన్ 1, 303 రైఫిళ్ళు 4, సింగిల్ షాట్ రైఫిల్ 1 , ఎయిర్ గన్స్ 2 మొత్తం 24 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లొంగిపోయిన 41 మందిలో ఇద్దరు తెలంగాణ వారు కాగా.. 39 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు ఉన్నారన్నారు. అలాగే 11 మంది గెరిల్లా ఆర్మీ బెటాలియన్ చెందిన వారు ఉన్నట్లు తెలిపారు. 24 ఏళ్లుగా అండర్ గ్రౌండ్‌లో ఉన్న తెలంగాణకు చెందిన ఎర్రోల్ల రవి అలియాస్ సంతోష్, ప్రవీణ్ లొంగిపోయారని అన్నారు. అలాగే కనికారుపు ప్రభంజన్ పార్టీ సభ్యుడు, పీడీఎస్ సభ్యుడు, రెండో రీజినల్ కమాండ్ ఆఫ్ తెలంగాణకు చెందిన 5 మంది, కొత్తగూడెం, అల్లూరు సీతరామరాజు డీవీసీ స్టేట్ కమిటీ క్యాడర్‌కు చెందిన నలుగురు సరెండర్ అయినట్లు చెప్పారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మావోయిస్టులు లొంగుపోయారని డీజీపీ వెల్లడించారు. ప్రాణాలు కాపాడుకోడానికి తెలియని ప్రదేశాలకు వెళ్లాలని మావోయిస్టు పార్టీ ఒత్తిడి చేసిందని.. ఇలాంటి పరిస్థితుల్లో వేరే ప్రాంతాలకు వెళ్లడం కష్టంగా భావించి మావోలంతా లొంగిపోయినట్లు తెలిపారు. డివిజనల్ కమిటీ సభ్యులకు రూ. 4 లక్షలు, సభ్యులకు రూ.4 లక్షల రివార్డు అందజేస్తున్నామన్నారు. ఆయుధాలతో లొంగిపోతే వారికి మరింత నగదును రివార్డ్స్ కింద అందజేస్తున్నామని చెప్పారు. కోటి 47 లక్షల రివార్డ్స్ అందిస్తున్నామని.. తక్షణ సహాయం కింద రూ.25 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఈ ఏడాది 509 మంది మావోయిస్టులు లొంగిపోయారన్నారు. తెలంగాణకు చెందిన 54 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇందులో 5 మంది సెంట్రల్ కమిటీలో ఉన్నారని , 8 మంది స్టేట్ కమిటీలో ఉన్నారన్నారు. అలాగే 13 మంది డివిజన్ కమిటీ , 12 మంది కిందిస్థాయిలో సభ్యులుగా ఉన్నట్లు చెప్పారు. వీరిలో 48 మంది వేరే రాష్ట్రాల్లో పని చేస్తున్నారని.. ఏడుగురు మాత్రమే తెలంగాణలో ఉన్నట్లు గుర్తించినట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. అయితే కొన్ని రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ పోలీసులు అదుపులో ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. కుంరం భీమ్ ఆసిఫాబాద్‌జిల్లా సిర్పూర్‌లో 15వ తేదీన ఉదయం 16 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కినట్టు వార్తలు వచ్చాయి. దండకారణ్యం, కర్రెగుట్టల్లో జరుగుతున్న 'ఆపరేషన్‌కగార్' నుంచి తప్పించుకొని వచ్చిన వీరు ఇక్కడ ఓ ఇంట్లో షెల్టర్‌పొందుతున్నట్టు తెలిసింది. స్టేట్ ఇంటెలిజెన్స్ సమాచారంతో పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. పట్టుబడ్డ వారిలో తొమ్మిది మంది మహిళలు, ఏడుగురు పురుషులు ఉన్నట్లు తెలిసింది. అదుపులోకి తీసుకున్న వారిలో దామోదర్ కూడా ఉన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నది. ఆయనతో పాటు డిస్ట్రిక్ట్ కమాండెంట్ మెంబర్స్ నలుగురు ఉన్నట్లు సమాచారం. మావోయిస్టుల నుంచి 303 తుపాకులు, ఏకే-47 లు తదితర ఆయుధాలు కూడా పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. పట్టుకున్న మావోయిస్టులను పోలీసులు అత్యంత రహస్యంగా హైదరాబాద్ కు తరలించా దండకారణ్యం నుంచి తప్పించుకుని చత్తీస్ గఢ్, మహారాష్ట్ర మీదుగా ఆసిఫాబాద్ జిల్లాలో ప్రవేశించారు.



# సర్ ఎసరు.. లక్షల్లో ఓట్ల తొలగింపు

( మొదటిపేజీ తరువాయి )

అక్కడ 1.56 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 12 లక్షల మందికి పైగా వేరే చోటికి తరలివెళ్లిపోయారు. దీంతో చెన్నై ఓటర్ల సంఖ్య 40 లక్షల నుంచి 26 లక్షలకు తగ్గిపోయింది. తమిళనాడులో అతిపెద్ద నియోజకవర్గమైన షోలింగనల్లూర్‌లో 2,18,439 ఓట్లను తొలగించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ పోటీ చేసి గెలిచిన కొలత్తూర్ నియోజకవర్గంలో 1.03 లక్షల ఓట్లను తొలగించారు. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చెపాక్ తిరువల్లికేణి నియోజకవర్గంలో 89 వేల ఓట్లు తగ్గాయి. మాజీ సీఎం ఎడప్పాడి కె పళనిస్వామి నియోజకవర్గంలో 20 వేలకు పైగా ఓట్లను తొలగించారు.




తమిళనాడులోని కోయంబత్తూర్ జిల్లాలో భారీగా ఓట్ల తొలగింపులు జరిగాయి. కోయంబత్తూర్‌లో ఏకంగా 6.5 లక్షల ఓట్లను తొలగించారు. కోయంబత్తూరు లోక్ సభ నియోజకవర్గంలో మొత్తం ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. వాటిలో 2021లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఐదు సీట్లలో అన్నాడీఎంకే, ఒక సీటులో బీజేపీ గెలిచింది. దిండిగల్ జిల్లాలో 2.34 లక్షల ఓట్లు, కాంచీపురం జిల్లాలో 2.74 లక్షల ఓట్లు తొలగింపునకు గురయ్యాయి. ఓటర్ వెబ్ సైట్‌లో ఓటరు కార్డు నంబర్‌ను నమోదు చేయడం ద్వారా ముసాయిదా ఓటరు జాబితాలో మీ పేరు ఉందో లేదో తనిఖీ చేయవచ్చని ఈసీ అధికారులు తెలిపారు.

మరోవైపు, గుజరాత్‌లో 73.73 లక్షల ఓట్లను తొలగించింది ఈసీ. దీంతో ఎస్ఐఆర్ తర్వాత గుజరాత్ ఓటర్ల సంఖ్య 4.34 కోట్లకు తగ్గింది. అంతకుముందు ఈ సంఖ్య 5.08కోట్లుగా ఉండేది. 18,07,278 ఓటర్లు మరణించగా, 40,25,553 ఓటర్లు వేరే చోటికి వెళ్లిపోయారు. 3,81,470 డబుల్ ఓట్లు ఉన్నాయి. ఇలా మొత్తంగా 73.73లక్షల ఓట్లు తొలగింపునకు గురయ్యాయి. ఇటీవలే బంగాల్‌లోనూ ఎన్నికల సంఘం 58 లక్షల ఓట్లను తొలగించింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ముసాయిదాను రిలీజ్ చేసింది. పేర్లు తొలగించిన ఓటర్లలో 24 లక్షల మంది మరణించారని, మరో 19 లక్షల మంది ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారని, 12 లక్షల మంది తప్పిపోయారని, 1.38 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని పేర్కొంది. ఇతర కారణాలతో మరో 57 వేల మంది పేర్లను తొలగించినట్లు తెలిపింది. లోక్‌సభలో రాహుల్ గాంధీ డిసెంబర్ 9న ఎన్నికల సంస్కరణలపై చర్చలో పాల్గొంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల సంఘం పాత్రపై అనుమానం వ్యక్తం చేశారు, అలాగే అధికార పక్షంపై ఓటు దొంగతనం వంటి తీవ్రమైన ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, ఆధారాలు లేకుండా ఎలాంటి ఆరోపణలు చేయనని స్పష్టం చేశారు. అధికార పక్షం సూచనల మేరకు ఎన్నికల సంఘం పనిచేస్తోందని ఆయన అన్నారు. రాహుల్ తన ప్రసంగంలో ఆర్ఎస్ఎస్‌పై కూడా విమర్శలు గుప్పించారు. రాజ్యాంగ సంస్థలను కూడా స్వాధీనం చేసుకుంటున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఎన్నికల సంస్కరణలపై మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ సూచనల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ జరిగిందని ఆయన అన్నారు. నకిలీ ఓటర్లకు ఎన్నికల సంఘం వద్ద సమాధానం లేదు. ఓటు దొంగతనం దేశద్రోహమని రాహుల్ అన్నారు. మన దేశం ఒక వస్త్రం లాంటిది. దానిలోని అన్ని దారాలు ఒకేలా ఉంటాయి. అందరూ సమానమే. అని అన్నారు. హర్యానాలో ఓటు చోరీ జరిగిందని అన్నారు. బ్రెజిల్ మోడల్‌ను ప్రస్తావిస్తూ, బ్రెజిల్ మోడల్ పేరు 22 సార్లు ఓటర్ల జాబితాలో వచ్చిందని, ఒక మహిళ పేరు 200 సార్లు ఓటర్ల జాబితాలో వచ్చిందని చెప్పారు.

## జంగం సంగయ్యపై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- బీఆర్ఎస్ పార్టీ కోట్‌పల్లి మండల అధ్యక్షులు సుందరి అనిల్
- దోషులను కఠినంగా శిక్షించాలి



**కోటపల్లి, విశాలభారతి**: మండలానికి చెందిన జంగం సంగయ్యపై నిన్న రాత్రి జరిగిన హత్యాయత్నాన్ని బీఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని కోట్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ తెలిపారు. ఈ ఘటన పూర్తిగా రాజకీయ దురుద్దేశాలతో, కక్షసాధింపు చర్యగా జరిగిందని అనుమానం వ్యక్తం చేశారు. ఇటీవలే సర్పంచ్ ఎన్నికల్లో జంగం సంగయ్య భార్య విజయం సాధించి, ఇంకా ప్రమాణ స్వీకారం కూడా జరగకముందే ఇలాంటి దాడికి పాల్పడటం వెనుక తప్పకుండా రాజకీయ కోణం ఉందని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న సర్పంచ్ భర్తకే న్యాయం జరగని పరిస్థితి ఉంటే, సామాన్య ప్రజలకు పోలీస్ శాఖ న్యాయం ఎలా అందిస్తుందనే అనుమానాలు ప్రజల్లో తలెత్తే అవకాశం ఉందని ఆయన అన్నారు. అలాంటి పరిస్థితి తలెత్తకముందే పోలీసులు తక్షణమే స్పందించి, ఈ దాడికి పాల్పడ్డ దుండగులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టం, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ బాధ్యతగా వ్యవహరించాలని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని మండల బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని సుందరి అనిల్ తెలిపారు.

## అన్నదాన కార్యక్రమానికి 9 క్వింటాళ్ల బియ్యం అందజేత

- అయ్యప్ప బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న పల్లె గోపాల్ గౌడ్



**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:** మండల కేంద్రంలోని శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండలకాలం మాల ధారణ చేసిన స్వాములకు ప్రతి ఏటా నిర్వహించే నిత్య అన్నదానం (అన్నప్రసాద) కార్యక్రమానికి తన వంతు సహాయంగా బీఆర్ఎస్ నాయకులు డా. పల్లె గోపాల్ గౌడ్ 900 కిలోల (9 క్వింటాళ్ల) బియ్యం విరాళంగా అందజేశారు. సందర్భంగా పల్లె గోపాల్ గౌడ్‌ను ఇబ్రహీంపట్నంలో మండల కేంద్రంలో అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు స్వామి అయ్యప్ప బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చందర్ మోహన్ నాయర్, జంగయ్య, దొంకని శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాయని సత్యనారాయణ, తాళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో నోట్, డ్రాయింగ్ పుస్తకాలు పంపిణీ



**దేవరుప్పుల, విశాలభారతి:** హరిజన కాలనీ నీర్మల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ జనగామలోని ఎస్ సిఐ మున్సిపల్ బ్యాంక్ బ్రాంచ్ లో ఫీల్డ్ ఆఫీసర్ గా పనిచేసి ఇటీవల బదిలీ పై హన్మకొండ బ్రాంచ్ కి వెళ్ళిన శ్రీ రేఖల ఉష యాదవ రావు దంపతులు తమ కుమార్తె రుహిక జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థులందరికీ సుమారు 5 వేల రూపాయల విలువ చేసే నోట్ పుస్తకాలు, డ్రాయింగ్ పుస్తకాలు, క్రేయాన్ లు , పెన్నులు, జామెట్రీ బాక్స్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దాత శ్రీ యాదవరావు గారు మాట్లాడుతూ మా కుమార్తె జన్మదినం సందర్భంగా మా కుమార్తె ను ఆశీర్వ దించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.. మా పాప పుట్టినరోజును ఇలా విద్యార్థులందరి సమక్షం జరుపుకోవడం మాకు చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో పాఠశాల విద్యార్థులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు.. ఈ అవకాశం ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు గారికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశం అనంతరం హరిజన కాలనీ నీర్మల పాఠశాల విద్యార్థులకు మరియు అంగన్వాడి విద్యార్థులకు అందరికీ నోటి పుస్తకాలు, జామెంట్రీ బాక్స్, డ్రాయింగ్ బుక్స్, క్రేయాన్స్ అందజేశారు. ఈ సమావేశంలో హెచ్ ఎం కిరణ్ కుమార్ తో పాటు పాఠశాల ఏఐపీసీ చైర్మన్ చంద్రకళ గారు అంగన్వాడీ టీచర్లు నల్ల నిర్మల, లక్ష్మి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకానికి అనుగుణంగా పాలన ఉండాలి

**నూతన సర్పంచుల సన్మానంలో ఎమ్మెల్యే పాయం**



**అశ్వాపురం, విశాలభారతి:** మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజల నమ్మకాన్ని కనుగుణంగా పాలన కొనసాగించాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలో ఏర్పాటుచేసిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత నూతన సర్పంచులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులను ఎంతో నమ్మకంతో గెలిపించిన ప్రజలకు విశ్వసనీయతతో పనిచేసి గ్రామ సమస్యల పట్ల శ్రమించాలన్నారు. ఎన్నికలలో గెలుపుకోసం పనిచేసిన కార్యకర్తల శ్రమని గుర్తిస్తూనే ఇది కార్యకర్తల విజయమని, వారి కృషితోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలే మన అభ్యర్థులను గెలిపించాయన్నారు. ఇది ఏ ఒక్కరి విజయం కాదని కార్యకర్తల సమిష్టి విజయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బూరెడ్డి వెంకటరెడ్డి, ఎస్కే ఖదీర్, గాదె వెంకటరెడ్డి, బట్టా సత్యనారాయణ, తూము వీరరాఘవులు, బచ్చు వెంకటరమణ నూతన సర్పంచులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని మార్చాలని చూస్తే సహించేది లేదు



**అశ్వాపురం, విశాలభారతి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొత్తగా జి రామ్ జి చట్టంగా మార్చాలని చూస్తే సహించేది లేదని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మోకాళ్ళ రమేష్ అన్నారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి, 2025 పేరుతో 197 బిల్లును తెచ్చి హడావుడిగా చట్టం చేయడాన్ని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఈ కొత్త చట్టం వల్ల ఉపాధి హామీ తల లేని మొండంగా తయారు అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటువంటి ఆలోచనలు మానుకుంటే మంచిదన్నారు. మొండిగా వ్యవహరించి నూతన చట్టాన్ని తీసుకొస్తే ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.




## యశోద హాస్పిటల్‌లో అడ్వాన్సుడ్ రోబోటిక్ సర్జరీ విజయవంతం

**ఖమ్మం, విశాలభారతి:**

హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ సర్జికల్ ఆంకాలజీ అండ్ అడ్వాన్సుడ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ సచిన్ మార్ద ( యశోద హాస్పిటల్ సోమాజిగూడ ) మాట్లాడుతూ ఖమ్మం పోలిశెట్టి గూడెం ప్రాంతానికి చెందిన రమేష్ వయసు 44 సంవత్సరాలు . గొంతు నొప్పితో మాట్లాడలేక పోవడం , మింగ లేకపోవడం జరిగింది . ఇలాంటి పరిస్థితుల్లో యశోద హాస్పిటల్ ను సంప్రదించగా ప్రొవాక్స్ ప్రొస్టసిస్ ద్వారా పరీక్షించగా పేషెంట్ రమేష్ కు గొంతు దగ్గర పెద్ద ట్యూమర్ వచ్చిందని దానిని స్వర పేటిక క్యాన్సర్ గా నిర్ధారించడం జరిగిందని పేర్కొన్నారు . ఇలాంటివి ప్రపంచంలో అరుదుగా వస్తాయని అన్నారు . వీటికి అరుదైన శాస్త్ర చికిత్స అందించవచ్చని తెలిపారు . కొత్త టెక్నాలజీని ఉపయోగించి కృత్రిమ స్వర పేటికను తయారు చేయవచ్చు . దానిని గొంతు స్వర పేటిక దగ్గర ఒక హోలు పెట్టి దాని ద్వారా ఈ కృత్రిమ స్వర పేటికను పంపించి ఇంపోర్టెడ్ తో సర్జరీ చేయడంవల్ల స్వరం వస్తుంది . ఆ తర్వాత కి తినవచ్చు , మాట్లాడవచ్చు . ఇది ఒక మిరాకిల్ గా భావించవచ్చు . చెడు అలవాటులకు దూరంగా ఉండాలి . క్యాన్సర్ కి చికిత్స ఉంది జీవన కాలం పొడిగించవచ్చు అని అన్నారు . గతంలో కోదాడ వాసి సతీష్ అనే పేషెంట్ కు నాలుక దగ్గర క్యాన్సర్ వచ్చింది . అతనికి నాలుగు సంవత్సరాల క్రితం నాలుక భాగం దగ్గర సర్జరీ సమయంలో అవసరమైన బాగానీ తొలగించి కొత్త ప్లాస్టిక్ సర్జరీ ద్వారా అతికించడం జరిగింది . ఇంకా రేడియేషన్ కూడా అయింది . అతను తినడం మాట్లాడడం చాలా బాగా చేయగలుగుతున్నారు . యశోద హాస్పిటల్ లో రొమ్ము పునర్నిర్మాణం (పునః నిర్మాణం ) , రోబోటిక్స్ , రేడియేషన్ థెరపీ , ఐఎంఆర్ఐ , ఎం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి థెరపీ , ఐ జి ఆర్ ఐ , మెడికల్ అంకాలజీ కీ యో థెరపీ లాంటివి అత్యుత్తమ అరుదైన శాస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు . క్యాన్సర్ అవగాహన కొరకు వి యామ్ అన్ స్టాపబుల్ టుగెదర్ వి కెన్ అనే బుక్ ను ప్రింట్ చేయడం జరిగిందని , దీనిలో పేషెంట్ మోటివేషన్ స్టోరీలు , జనరల్ అవేర్‌నెసి , ముందు జాగ్రత్తలు , న్యూట్రిషన్ , వివిధ రకాల పేషెంట్లకు ఉపయోగపడే విషయాలను రూపొందించడం జరిగిందని అన్నారు . ఈ బుక్ ను పేషెంట్ ఫ్యామిలీకి అందించారు . ఈ కార్యక్రమంలో శ్రీధర్రావు మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ మరియు పేషెంట్ భార్య పాల్గొన్నారు .

# సొసైటీ పాలకవర్గాలు రద్దు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లతో కూడిన పాలకవర్గాలను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు తొమ్మిది జిల్లాలకు చెందిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల పాలకవర్గాలను కూడా తొలగిస్తూ శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని సహకార రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. రాష్ట్రంలోని సహకార సంఘాలకు గత ప్రభుత్వం హయాంలో 2020 ఫిబ్రవరి 13న ఎన్నికలు జరిగాయి. నిబంధనల ప్రకారం ఐదేళ్ల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరితోనే ముగిసింది. అయితే, పరిపాలనాపరమైన కారణాల దృష్ట్యా అప్పట్లో ప్రభుత్వం వీరి పదవీకాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించింది. ఆ పొడిగింపు గడువు కూడా ఆగస్టు 14వ తేదీతోనే పూర్తి కావడంతో, ప్రస్తుత ప్రభుత్వం పాత పాలకవర్గాలను పూర్తిగా రద్దు చేస్తూ తుది నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార సంఘాలు వెన్నెముక వంటివి. రైతులకు అవసరమైన తక్షణ సాయాన్ని అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. సాగు అవసరాల కోసం రైతులకు స్వల్పకాలిక , మధ్యకాలిక రుణాలను అందజేయడం చేస్తుంటాయి. వీటితో పాటు.. సొసైటీల ద్వారా సబ్సిడీపై నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతులకు సరఫరా చేస్తాయి. ప్రభుత్వం మద్దతు ధరతో చేపట్టే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో పీఏసీఎస్ కీలక బాధ్యత వహిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే వ్యవసాయ అనుబంధ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కూడా దీని బాధ్యత. పాలకవర్గాల రద్దు నేపథ్యంలో.. పీఏసీఎస్, డీసీసీబీల నిర్వహణ స్తంభించకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. తదుపరి ఎన్నికలు నిర్వహించే వరకు లేదా కొత్త ఉత్తర్వులు వచ్చే వరకు ఈ సంస్థల బాధ్యతలను పర్సన్ ఇన్ చార్జ్ కమిటీలకు లేదా ప్రభుత్వ అధికారులకు అప్పగించనున్నారు. ముఖ్యంగా తొమ్మిది జిల్లాల డీసీసీబీలకు జిల్లా కలెక్టర్లను బాధ్యులుగా నియమించడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో సహకార ఎన్నికలకు మార్గం సుగమం కానుంది. కొత్త జిల్లాల ప్రాతిపదికన ఈ సంఘాలను పునర్వ్యవస్థీకరించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. గతంలో ప్రభుత్వం జిల్లాల్లో కలెక్టర్లకు సహాయకులుగా ఉంటూ వస్తున్న జాయింట్ కలెక్టర్ పదవిని రేవంత్ సర్కారు రద్దు చేసింది. వారిని ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్లుగా మార్చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో పాలనలో వెసులుబాటు కోసం జేసీలను ప్రవేశ పెట్టారు. అయితే ఈ పదవులను రద్దు చేసిన సర్కారు వారికి కీలక బాధ్యతలు అప్పగించింది. ఇకపై వారంతా అటవీ భూముల సంరక్షణకు చర్యలు తీసుకుంటారు. అటవీభూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు చేపడతారు. 1967 ఫారెస్ట్ చట్టం ప్రకారం వీళ్లందా ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పర్యవేక్షణలో పని చేస్తారు. 1927 చట్టం ప్రకారం నియమితులయ్యే ఫారెస్టు సెటిల్మెంట్ ఆఫీసర్లు అటవీ భూములు నిర్ధారించడం, రక్షించడం, అక్కడ నివసించే వారి హక్కులను కాపాడటం, వారి భూహక్కులకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడం చేస్తారు. వీళ్లు అడవుల్లో తిరిగే స్వేచ్ఛ ఉంటుంది. ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ, గ్రామసభల నిర్వహణ, ఇతర అభివృద్ధి పనుల్లో భాగమై కలెక్టర్లకు సహాయంగా ఉన్న జేసీల పదవి రద్దు సంచలనంగా మారింది. ఈ భారమంతా కలెక్టర్లపై పడింది. క్షేత్రస్థాయి పనుల పర్యవేక్షణ ప్రభుత్వంతో సమన్వయం అన్నీ వాళ్లే నేరుగా పర్యవేక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.




# మంత్రిని కాబోతున్నా..!

( మొదటిపేజీ తరువాయి )

తడితే త్వరలోనే మంత్రి పదవి వస్తుందని.. అప్పటి వరకు వేచి చూస్తానని ఆయన అనడం వెనుక అధిష్టానం నుండి ఏదైనా గ్రీన్ సిగ్నల్ వచ్చిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుండి ఇప్పటి వరకు రెండు సార్లు మంత్రి వర్గ విస్తరణ జరిగింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం తెలంగాణ అసెంబ్లీ బలాన్ని బట్టి గరిష్టంగా 18 మంది మంత్రులు ఉండవచ్చు. మొదట సీఎంతో పాటు.. 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మొత్తం సంఖ్య 12 కి చేరింది. తర్వాత సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేస్తూ ముగ్గురు కొత్త మంత్రులను కేబినెట్‌లోకి తీసుకున్నారు. అందులో.. గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరికి మంత్రి పదవులు దక్కాయి. ఆ తర్వాత మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ ను మంత్రిగా నియమించడంతో మంత్రివర్గ సంఖ్య 16 కి పెరిగింది. ప్రస్తుతం కేబినెట్‌లో ఇంకా రెండు ఖాళీలు ఉన్నాయి. ఈ రెండు స్థానాల కోసం కాంగ్రెస్ పార్టీలో భారీ స్థాయిలో పోటీ నెలకొంది. రాజగోపాల్ రెడ్డి మొదటి నుంచీ ఈ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఒకే కుటుంబం నుండి ఇద్దరు మంత్రులు ఉండకూడదనే వాదనను రాజగోపాల్ రెడ్డి తిప్పికొడుతున్నారు. క్రికెట్‌లో ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్ ఇద్దరూ దేశం కోసం ఆడలేదా అని ప్రశ్నిస్తూ.. తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉన్నా తనకు పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.



పార్టీలో చేరే సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అధిష్టానాన్ని కోరుతున్నారు. అయితే సామాజిక సమీకరణాలు, జిల్లాల వారీ ప్రాతినిధ్యం దృష్ట్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ రెండు స్థానాలను ఎవరితో భర్తీ చేస్తారనేది సస్పెన్స్‌గా మారింది. తెలంగాణ కేబినెట్‌లో ఇంకా మైనార్టీ వర్గానికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ ఉంది. అలాగే హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ వంటి జిల్లాల నుండి మంత్రులు లేరు.

ముదిరాజ్ సామాజిక వర్గం నుండి వాకిటి శ్రీహరిని, మాల మరియు మాదిగ వర్గాల నుండి వివేక్, లక్ష్మణ్‌లను తీసుకోవడం ద్వారా ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది. మిగిలిన రెండు స్థానాల్లో ఒకటి రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తే.. మరొకటి మైనార్టీ లేదా మహిళా కోటాలో వెళ్లే అవకాశం కనిపిస్తోంది. రాజగోపాల్ రెడ్డి ధీమాను చూస్తుంటే.. తదుపరి విస్తరణలో ఆయనకు చోటు ఖాయమనే ప్రచారం జరుగుతోంది. కానీ కాంగ్రెస్ రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టమే మరి. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి టార్గెట్‌గా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు అడ్డుపడుతున్నారని, జానారెడ్డివంటి వారు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని మండిపడ్డారు. ధర్మరాజులాగా ఉండాల్సిన జానా రెడ్డి కూడా మహాభారతంలో ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారు. నా కైతే బాధ అనిపిస్తుంది. నేను పనికొచ్చే మనిషనికి... వెయ్యి మందిని కాపాడే వ్యక్తిని, నా లాంటి వ్యక్తికి ఏదైనా వస్తుంది అంటే అడ్డం తగులుతున్నారంటే నాకు ఏం చెప్పాలో అర్థం అయితలేదు. ఇంతకంటే ఎక్కువ చెప్పలేను. చెప్పాలనుకుంది చెప్పాను' అంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో హల్‌చల్ అయిన సంగతి తెలిసిందే. 'నన్ను చూస్తే భయపడుతున్నారు. వీడు వస్తే ఏం చేస్తాడని అనుకుంటున్నారో? ఏమో?.. అధిష్టానం పదవి ఇస్తామని అనుకుంటుంది. 20 ఏళ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డికి రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వాలని ఇప్పుడు గుర్తుకు వచ్చిందా?. తెలంగాణలోని పార్లమెంట్ నియోజకవర్గాలకు మంత్రులను ఇంఛార్జ్‌గా పెట్టారు... ఏ మంత్రి పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించారా?. కానీ భువనగిరికి ఎమ్మెల్యేను ఇంఛార్జ్‌గా పెట్టారు. అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇంఛార్జ్‌లుగా మంత్రులను పెడితే... నాకు కెపాసిటీ, మంచిపేరు లేకుంటే భువనగిరి స్థానానికి ఇంఛార్జ్‌గా ఎందుకు పెడతారు?. నన్ను ఇంఛార్జ్‌గా పెట్టినందుకు ఇక్కడి నుంచి గెలిపించామా? లేదా?. మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, మెదక్, కరీంనగర్ పార్లమెంట్ స్థానాలకు మంత్రులకు ఇంచార్జ్‌లను పెడితే అక్కడ అభ్యర్థులు గెలిచారా?. మంత్రులంతా ఎక్కడ పోయారు' అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.

## పౌర్ణమి సందర్భంగ అన్నదాన కార్యక్రమం




**సికింద్రాబాద్, విశాలభారతి:** పౌర్ణమి సందర్భంగా ఇందిరానగర్ కాలనీ రోడ్డు నెంబర్ 5లోని మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈఅన్నదాన కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మై ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ,నిర్వాహకులు జగన్, మల్లికార్జున్, సుదీర్, శ్రీనివాస్,శ్యాం,రాంమోహన్,రవి,కిట్టులతో పాటు సరియూ టీమ్ సభ్యులతో పాటు నాయకులు రవిప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దినేష్ కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ మాదిగ



**సికింద్రాబాద్, విశాలభారతి :** మూడు నెలల క్రితం పార్సిగుట్ట వినోభానగర్ నాళాలలో కొట్టుకు పోయిన దినేష్ కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పరామర్శించారు. గతంలో కురిసిన బారి వర్షాల వల్ల ముషీరాబాద్ వినోభానగర్ లో వర్షం పడి వరద ఫ్లో ఎక్కువైతుందదున తన వాహనం తీయబోయి గోడ కూలి నాలాలో కొట్టుకుపోయిన దినేష్(సన్నీ) ఆచూకీ ఇంకా లభించలేదు. నెలలు గడుస్తున్న అధికారులు దినేష్ ఆచూకీ తెలుసుకోవడంలో విఫలమయ్యారు అని,దినేష్ కుటుంబం కనీసం ఉండడానికి ఇల్లు కూడాలేని పరిస్థితిలో వారి జీవన ఆధారం కొరకు దినేష్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన,ఆయన అప్పటికి వారి కుటుంబాన్ని ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని అన్నారు. దినేష్ లేని లోటు ఆ కుటుంబానికి తీరలేనిదని, ప్రభుత్వం తక్షణమే స్పందించి దినేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం, ఒక్క డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని.. దినేష్ కుటుంబానికి అండగా ఉంటామని.. ఆ కుటుంబాన్ని ఓదార్చిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్నారు. అనంతరం దినేష్ కొట్టుకుపోయిన నాలాను మందకృష్ణ మాదిగ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ,ఎడ్ల రుద్ర మాదిగ,బాబు మాదిగ, గండి కృష్ణ, గజ్జల రాజశేఖర్ మాదిగ,తుమ్మల శివప్రసాద్, వినయ్, డప్పు మహేష్, రాజారపు ప్రభాకర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరోజిని వనితా ఫార్మసీ కాలేజీ గ్రాడ్యేయేషన్ డే

**ముఖ్యఅతిధిగా హాజరై డిగ్రీ పట్టాలను అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**ముషీరాబాద్, విశాలభారతి:** సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం తార్నాకలోని కాలేజీలో ఘనంగా జరిగాయి. ఎస్ఎన్ పిఎమ్.వి. చైర్మెన్ డా. బి. ప్రజాశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ భారీ నీటిపారుదల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పట్టభద్రులైన గ్రాడ్యుయేట్లందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. జీవితాంతం నేర్చుకోవడం ఆవిష్కరణలు చేయడం, సమాజానికి అంకిత భావంతో సేవ చేయాలని సూచించారు. అనంతరం బి. పార్మసీ, ఫార్మా డి. ఎం, ఫార్మసీ, పట్టభద్రులకు డిగ్రీ సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. పుల్లారెడ్డి స్మారక బంగారు పతకాన్ని అత్యధిక మార్కులు సాధించిన బి. ఫార్మసీ గ్రాడ్యుయేట్ కమిలా ఆఫ్రిస్కు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన సర్పంచ్ ఎర్ర వెంకటేష్ యాదవ్

**గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సర్పంచ్‌లు పని చేయాలి - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్మెట్ :** ఇటీవల జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో జాఫర్ గూడ గ్రామ పంచాయతీ నూతనంగా విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్ ఎర్ర వెంకటేష్ యాదవ్, ఉప సర్పంచ్ జంగా రెడ్డితో పాటు వార్డు సభ్యులు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని తొర్రర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సర్పంచ్‌లు పనిచేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేకూర్చేలా ముందుకు సాగాలని తెలిపారు.అలాగే గ్రామాలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కావాల్సిన నిధులను త్వరలో కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జాఫర్ గూడ గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డిని కలిసిన లష్కర్ గూడ నూతన సర్పంచ్,వార్డు సభ్యులు



**విశాల భారతి, అబ్దుల్లాపూర్మెట్ :** అబ్దుల్లాపూర్మెట్ మండలం లష్కర్ గూడ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ అల్లే ఐలయ్య, ఉప సర్పంచ్ కరిమెల రాజుతో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా విజయం సాధించిన వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రతి నిరుపేద కుటుంబానికి అందేలా ముందుండి పనిచేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కిన్ శేఖర్ , గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ ముందస్తు భద్రతా చర్యలు

- **బాలానగర్‌లో చర్చల పెద్దలతో సీఐ సమావేశం**

**కూకట్ పల్లి విశాలభారతి:**



రానున్న క్రైస్తవుల ప్రధాన పండుగ క్రిస్మస్ సందర్భంగా, బాలానగర్ పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు భద్రతా చర్యలను చేపట్టారు. ఇందులో భాగంగా, శుక్రవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఎస్ఐలు సరిత రెడ్డి, వినోద్ కుమార్ నేతృత్వంలో డివిజన్ పరిధిలోని పలు చర్చిలను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు చర్చిల పెద్దలు, పాస్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హెచ్ఐఎల్ క్రైస్ట్ చర్చ్, రాజు కాలనీ ఎలిమ్ ఎం.బి చర్చ్, నవజీవన్ నగర్ వధువు సంఘం చర్చ్, సాయి నగర్‌లోని బాప్టిస్ట్ చర్చ్, హెబ్రోన్ చర్చ్ సంఘ పెద్దలతో ఆయన మాట్లాడారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. క్రిస్మస్ దినాన చర్చిల్లో నిర్వహించే కార్యక్రమాల వివరాలను సీఐ నర్సింహా రాజు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, పండుగ వేళల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీసుల తరపున పలు సూచనలు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు చర్చిలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని సీఐ తెలిపారు. అదనపు సిబ్బందిని నియమించి, నిఘా పెంచుతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**



శంషాబాద్ మండలం పాలమాకులలోని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో తెలంగాణ బీసీ వెల్ఫేర్ రాష్ట్రస్థాయి అండర్ 14, 17, 19 స్పోర్ట్స్ 2025 26 పోటీలను శుక్రవారం రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా సాయి క్రీడా పోటీలను ఇక్కడ నిర్వహించడం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యం. ఆటలు శారీరక దృఢత్వాన్ని ఇవ్వడమే కాకుండా, మీలో క్రమశిక్షణను, గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయి.మన తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇలాంటి రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను మరియు క్రీడల్లో ప్రోత్సాహాన్ని అందిస్తోంది. ఈ అవకాశాన్ని మీరు చక్కగా ఉపయోగించుకుని రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన అన్నారు. ప్రియమైన విద్యార్థులారా, ఈ పోటీల్లో మీరు కేవలం గెలవడమే కాకుండా, మీ ప్రతిభను చాటుకోవాలని కోరుకుంటున్నాను. క్రీడల్లో పాల్గొనడమే సగం విజయం. ఈ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ నా తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు అధ్యాపకులు ఉన్నారు.



## రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

**రాజేంద్ర నగర్, విశాలభారతి:**

రౌడీ షీటర్లు నేరప్రవృత్తిని వదిలి ఎదో ఒక ఉపాధి రంగాల్లో స్థిరపడాలని రాజేంద్ర నగర్ జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ సూచించారు. శుక్రవారం రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో అత్తాపూర్, నార్సింగీ పోలీస్ స్టేషన్ల పరిధిల్లోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్ల (నేరస్థుల) కదలికలను పోలీసులు ఎప్పుడూ పర్యవేక్షిస్తుంటారని, ఈ విషయాన్ని రౌడీ షీటర్ లందరూ గుర్తుంచుకోవాలని సూచించారు. రౌడీ షీటర్లు బెయిల్ షరతులను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే ఏ మాత్రం కుదరదన్నారు. అలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ దృష్టిని నేరాల వైపు మళ్ళిస్తే ఎంతో అమూల్యమైన జీవితాలను నాశనం అవుతాయన్నారు. ప్రధానంగా అర్థరాత్రి సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకుండా ఉండాలని వెల్లడించారు. . రౌడీ షీటర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే వెంటనే బెయిల్ రద్దు చేయబడుతుందని స్పష్టం చేశారు. దీని ఫలితంగా జ్యుడీషియల్ కస్టడీకి, (కటకటాల్లోకి ) పంపడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా నేరస్తులు తమ నేల ప్రవృత్తిని వదిలేసి తమ కుటుంబాల సంక్షేమం కోసం వివిధ ఉపాధి రంగాల్లో స్థిరపడాలని సూచించారు. పాత నేరస్తులు ఎవరైనా సరే మళ్లీ మళ్లీ తప్పు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది

- **ఎన్నికల వ్యవహారంలో ఫిల్టర్ తొలగించామనేది అవాస్తవం**
- **కొందరు అధికారులకు ఫిర్యాదు చేయడంతోనే ఫిల్టర్ తీసివేయాల్సి వచ్చింది**
- **సంగెం గ్రామంలో వాటర్ ఫిల్టర్ వివాదంపై క్లారిటీ ఇచ్చిన యెన్నం రఘుపతి రెడ్డి**

**కేశంపేట, విశాలభారతి:**



సంగెం గ్రామస్తులకు మంచినీరు అందించాలనే సదుద్దేశంతో సొంత ఖర్చుతో వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేశామని, కొంతమంది అధికారులకు ఫిర్యాదు చేయడం తో దానిని తొలగించాలన్న అధికారుల ఆదేశాల మేరకే వాటర్ ఫిల్టర్ ను తొలగించడం జరిగిందని ఈ విషయంలో కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని సంగెం గ్రామ కాంగ్రెస్ నాయకులు యెన్నం రఘుపతి రెడ్డి ఖండించారు. కేశంపేట మండలం సంగెం గ్రామంలో రాజుకున్న వాటర్ ఫిల్టర్ వివాదంపై ఆయన స్పందించారు. ఎలాంటి లాభపేక్ష లేకుండా నెలకు 20 వేల రూపాయల స్వంత ఖర్చుతో గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వృధాగా ఉన్న పంచాయతీకి చెందిన భవనంలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గత రెండు సంవత్సరాలుగా నిరంతరాయంగా వాటర్ ఫిల్టర్ నడుపుతూ గ్రామస్తులకు నిరంధిస్తూ సేవ చేసామన్నారు. ఎన్నికలకు ముందు బోరు మోటర్లు కాలిపోవడంతో 30 వేల రూపాయల ఖర్చు చేసి వాటిని రిపేర్ చేయించి ఫిల్టర్ తిరిగి ప్రారంభించామన్నారు. అయితే వృధా వాటర్ పైప్ లైన్ నిండి పోవడంతో గ్రామస్తులు వడ్ల ధాన్యాన్ని సీసీ రోడ్లపై ఎండబెడుతుండటంతో అవి పాడుకాకుండా ఉండటానికి వాటర్ ఫిల్టర్ నీటి సరఫరా ఆగిందని తిరిగి పైప్ లైన్ పనులు చేయించి ఫిల్టర్ ను గ్రామస్తులకు అందుబాటులోనికి తెచ్చే క్రమంలో ఎంపీడీఓ అధికారికి ఎవరో ఫిర్యాదు చేశారని, ఫిల్టర్ అక్కడ నుండి తీసివేస్తే కొత్తగా ఏర్పాటు చేస్తారని పంచాయితీ కార్యదర్శి ద్వారా తమకు సమాచారం అందడంతో అక్కడ నుండి వాటర్ ఫిల్టర్ తొలగించడం జరిగిందన్నారు. అధికారుల ఆదేశాల మేరకే వాటర్ ఫిల్టర్ తీసివేశామనే విషయం గ్రహించాలని, అనవసరంగా తమపై కొందరు బురద చల్లాలని చూస్తే సహించేది లేదని ఆయన ఘాటుగా స్పంచించారు.

## మానవసేవే మాధవసేవఅన్నదానం మహాదానం

**పాల్వంచ, విశాలభారతి:** మానవసేవే భగవంతుని సేవ అని ప్రతి ఒక్కరూ తాము సంపాదించిన దానిలో కొంత బీదవారికి సహాయం చేయాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నటరాజ్ సెంటర్ లో శుక్రవారం పితృ అమావాస్య సందర్భంగా కొంతమంది దాతలు అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు. అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్వాల మాట్లాడుతూ అన్నదానం మహాదానమని తోటి వారికి సహాయం చేస్తే భగవంతుని కృప లభిస్తుందన్నారు.గత నాలుగు నెలలుగా ప్రతి పితృ అమావాస్య రోజు 300 బీదలకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులను కొత్వాల అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, మానవ సేవే మాధవ సేవ కార్యక్రమా నిర్వాహకులు బ్రహ్మశ్రీ బండారు సత్యనారాయణ చారి, శ్రీనివాసాచారి, గుత్తా శివన్నారాయణ, తొర్లికొండ సత్యం, దాసరి రాజు,నరసింహారావు, వెంకటేశ్వరరెడ్డి,రామాచారి, వీరాచారి సభ్యులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం



**విశాల భారతి, అబ్దుల్లాపూర్మెట్ :** ఇటీవల జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో అబ్దుల్లాపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా గెలుపొందిన మందుల విజయ శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ్‌గా ఎన్నికైన అంతటి సుష్మ అశోక్ గౌడ్లను శుక్రవారం రోజు గ్రామ పెద్దలు, వివిధ కాలనీల ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులుగా నూతన బాధ్యతలు చేపట్టిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ మండలం మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, స్థానిక గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని నూతన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికలప్పుడే రాజకీయాలు

- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **ఎమ్మెల్యేను కలిసిన కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోషశ్రీశైలం**



**కేశంపేట, విశాలభారతి:** గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిసాయని ఎన్నికల సమయంలోనే రాజకీయాలని ఇక గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ బొజ్జం సంతోషశ్రీశైలంతో పాటు వార్డు సభ్యులు శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను పంచాయతీ ద్వారా చేపట్టేందుకు నిధులను తగినంతగా కేటాయిస్తామని స్పష్టం చేశారు.గ్రామాల్లో ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉండాలని ఆ తర్వాత అందరూ కలిసికట్టుగా పనిచేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో ఐక్యత ద్వారానే అనేక అభివృద్ధిని సాధించవచ్చు అని ఆయన సూచించారు. గెలిచిన ప్రజాప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, నిర్దవెళ్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, అల్వాల్ సర్పంచ్ సురేష్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగళ్ల రమేష్‌పా ల్గొన్నారు.

## తిమ్మయిపల్లిలో పుర్రె లభ్యం


- **మహిళా పుర్రె అని అనుమానిస్తున్న పోలీసులు**



**కీసర,విశాల భారతి:** కీసర పోలీస్ స్టేషన్ పరిధి తిమ్మయిపల్లి మల్లన ఆలయం సమీపంలోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని పుర్రె లభ్యం.స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న కీసర ఇన్స్పెక్టర్ ఆంజనేయులు.మృతి చెందింది మహిళా అని అనుమానిస్తున్న పోలీసులు.ఈ సంఘటన జరిగి రెండు మూడు నెలలు అయి ఉండొచ్చు అని అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు. సంఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కీసర పోలీసులు.ఈ సంధర్భంగా కీసర సి ఐ మాట్లాడుతూ ఇటీవల ఎక్కడైనా మహిళా మిస్సింగ్ కేసులు నమోదు అయి ఉంటే కీసర పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరు అని సూచించారు.

## అక్రమ లేఅవుట్లు నిర్మిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **పెద్ద అంబర్పేట్ సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డికి వినతి పత్రం**
- **మాజీ కౌన్సిలర్ గంట లక్ష్మ రెడ్డి**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** పెద్ద అంబర్పేట్ మున్సిపాల్ సర్కిల్ జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమంగా లేఅవుట్లు నిర్మిస్తూ ప్రజలను మోసం చేస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ గంట లక్ష్మ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తూ హెచ్ఎండీ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి ప్లాట్ల విక్రయాలు జరుపుతున్నారని ఆరోపించారు. ఇలాంటి అక్రమ లేఅవుట్ల వల్ల సామాన్య ప్రజలు నష్టపోతున్నారని, భవిష్యత్తులో తీవ్ర సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని తెలిపారు. అక్రమ లేఅవుట్లపై వెంటనే విచారణ చేపట్టి, సంబంధిత బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు కూడా చేపట్టాలని గంట లక్ష్మ రెడ్డి కోరారు.

## జనవరి 19 వరకు డోర్ డెలివరీ మాసోత్సవాలు



**పాల్వంచ, విశాలభారతి:** ఏపీఎస్ఆర్టీసీ కార్గో పార్సెల్ సర్వీస్ లో డోర్ డెలివరీ మాసోత్సవాలు ఈ నెల 20వ తేదీ నుండి జనవరి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పాల్వంచ ఏపీఎస్ఆర్టీసీ కార్గో సర్వీస్ ఏజెంట్ యడ్లపల్లి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 84 పట్టణాలలో 50 కేజీల వరకు బరువైన వస్తువులను పది కిలోమీటర్ల దూరం వరకు డోర్ డెలివరీ సౌకర్యం కల్పించబడిందని, క్రిస్మస్, జనవరి 1, సంక్రాంతి పండుగల సందర్భంగా ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు.

# గ్రామపంచాయతీలో ఎన్నికైన సర్పంచులు కేసీఆర్ వైపే

**టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి**



**మొయినాబాద్, విశాలభారతి:**

ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం మీద విరక్తి చెంది కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. ఈ నెలలో 14వ తేదీన జరిగిన పంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ కు మద్దతుగా గెలుపొందిన కనకమామిడి సర్పంచ్ అంతిరెడ్డి గారి దివ్య మురళీధర్ రెడ్డి, ఖాసీం బౌలి సర్పంచ్ మాడి రాజేందర్ రెడ్డి, అమలాపూర్ సర్పంచ్ మద్యపాగ కృష్ణ శుక్రవారం రోజు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మీద నమ్మకం లేక టిఆర్ఎస్కు మద్దతుదారులు ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపు మగ్గుచూపుతున్నారని కాబట్టే సర్పంచ్ ఎన్నికల్లో టిఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని పాము చేయకుండా ప్రజలు నిత్యం అందుబాటులో ఉండే ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. మొదటిసారిగా వచ్చిన రాజకీయ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సర్పంచ్ పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేయాల్సిన అవసరం చాలా ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల మీద పెత్తనం సర్పంచిదే తప్ప ఎవరిది ఉండదని ఏ నిధులైన సర్పంచ్ సంతకంతోనే అభివృద్ధి చేయాల్సి ఉంటుందని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లో జమ అవుతుందని ఇందులో ఎవరి ప్రమేయం ఉండదని తెలిపారు. పంచాయతీకి రావలసిన నిధులని ఆపడానికి ఎవరి తరం కాదని ఆ నిధులతో గ్రామ అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. అధికార పార్టీలో ఉన్న సర్పంచులకైనా ప్రతిపక్ష విపక్ష పార్టీలకు చెందిన సర్పంచ్ల కైనా నేరుగా కేంద్రం నుంచి నిధులు వస్తాయని తెలిపారు. అధికార పార్టీ లేకుంటే నిధులు ఆపుతారని ఆలోచన సర్పంచులకు ఉండకూడదని సూచించారు కేంద్రం నుంచి నిధులు అందరూ సర్పంచులకు సమానంగా రావడం అది రాజ్యాంగ హక్కు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుధాకర్ యాదవ్, మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాణిక్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు జయావంత్, గణేష్ రెడ్డి, రామ్ రెడ్డి, అంజయ్య గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సత్యలింగం గౌడ్, షాబాద్ ప్రవీణ్, బాల మల్లేష్, ఎండి బిలాల్, పూసల పరమేష్, నవీన్ రావు, నరసింహ చారి, శ్రీ పాల్ రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# నక్కర్త మేడిపల్లి సర్పంచ్‌గా ముచ్చర్ల సుగుణ సంపత్

- **ప్రచార సమయంలో ఇచ్చిన ప్రతి హామీనీ అమలుచేస్తాం**
- **సుగుణ సంపత్ గెలుపుకోసం కష్టపడిన పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు**
- **ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి**



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నక్కర్త మేడిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ జోరు చూపించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముచ్చర్ల సుగుణ సంపత్ సత్తా చాటి విపక్షాలపై స్పష్టమైన ఆధిక్యాన్ని కనబర్చారు. సర్పంచ్ గా విజయం సాధించిన అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ని క్యాంప్ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సుగుణ సంపత్ మాట్లాడుతూ .. 367 ఓట్ల మెజార్టీతో తమను గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తన ప్రచార సమయంలో ఇచ్చిన ప్రతి హామీనీ ఎమ్మెల్యే రంగారెడ్డి సహకారంతో గ్రామం అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన పార్టీ కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లిక్కి నిర్మలమ్మ , ఎరుకలి బాలరాజ్ గౌడ్ , మాజీ ఎంపిటిసి మోటె శ్రీశైలం నూతన వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పెన్షనర్స్ దినోత్సవం



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యమానికి యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లాఅధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.పెన్షనర్స్ సమస్యలపై పోరాటం చేయడానికి ముందు ఉంటానని న్యాయబద్ధమైన పెన్షనర్స్ కోరికలను ప్రభుత్వం తీర్చాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు.పెన్షనర్స్ డే 2025 సంవత్సర పురస్కారాన్ని జై కేసారం గ్రామానికి చెందిన జీంద్రు పాండురంగారెడ్డి మరియు జెల్లా శ్రీనివాసులకు అందజేయడం జరిగింది.ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య స్వాగత ఉపన్యాసం చేశారు.అందరు ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ కోసమే విశేషంగా కృషిచేసిన డిఎస్ నకార చిత్రపటానికి పూలమాలవేసి జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏ.టీ.ఓ.కృష్ణమోహన్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ బి.శ్రీనివాస్ పాల్గొని పెన్షనర్ల సౌకర్యం కోసం సహకరిస్తామని సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాతరాజు ఆగయ్య,జిల్లా ప్రతినిధి నర్సిరెడ్డి,జిల్లా కౌన్సిలర్ సంద గళ్ళ కృష్ణయ్య గౌడ్,జిల్లా నాయకులు మోటే సత్తయ్య,సహా అధ్యక్షులు మొహమ్మద్ రజాక్,ఉపాధ్యక్షులు నారగోని కృష్ణయ్య గౌడ్,సహాయ కార్యదర్శి చింతల వీరయ్య,ఆర్గనైజింగ్ కార్యదర్శి బిక్కు నాయక్,ప్రచార కార్యదర్శి వర్కాల కిషోర్ కుమార్,బద్దం వసంత,చోల్లేటి రాజయ్య,కర్నాటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ డిఎస్పీ, శ్రీనివాస్ రెడ్డి**



**కోదాడ, విశాలభారతి:** ఈ నెల 21 తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం, కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన కలుగురి సమ్మయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు పేరూరు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్లగా రమేష్ మృతుడి కుటుంబ సభ్యులకు దాన సంస్కరణ నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ తల్లడి శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు కోరం పగిడయ్య అరికెళ్ల వేణు ఆత్మకూరి ప్రవీణ్ కుమార్, పెండకట్ల ఇంద్ర, తుమ్మ ధనమ్మ, తిప్పనపల్లి రాజు, అరికెళ్ల రఘుపతి,జయరాజు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తిప్పనపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారునికి 7 రోజుల జైలు శిక్ష

**నిజామాబాద్, విశాలభారతి:** పట్టణ పోలీస్ స్పెషల్ డ్రంక్ అండ్ఫోర్స్మెంట్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపిన బండి రమేష్ గౌడ్ తండ్రి మల్లేష్ గౌడ్ . హమాల్వాడి నిజాంబాద్ చెందిన వ్యక్తికి కౌన్సిలింగ్ మద్యం సేవించి ద్విచక్రం వాహనం నడుపుతుండగా పోలీసులు పట్టుకొని కౌన్సిలింగ్ నిర్వహించి కేసు నమోదు చేసి కోర్టుకు పంపగా అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ భవ్యశ్రీ 7 రోజుల జైలు శిక్ష విధించారని పట్టణ సీఐ సత్యనారాయణ గౌడ్ ఎస్ హెచ్ ఓ . శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రజనీకాంత్. అప్పారావు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**నిజామాబాద్, విశాలభారతి:** ఉపాధికి హామీ పనికి ఉరి వి బి జి రాంజీ జి బిల్లు ఆమోదం తెలపడాన్ని నిరసిస్తూ సిపిఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్. పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్యఆధ్వర్యంలో శుక్రవారం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదురుగా నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.బిజెపి నియంత చర్యలను ఆందోళన పోరాటాలతో తిప్పి కొట్టాలని. పార్లమెంట్లో విపక్షాల నిరసనల మధ్యలో వీబీ జిరామ్ జి బిల్లు బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదించడం పని పొందే రాజ్యాంగ హక్కును హరించడమే అవుతుందని . తన మంద బలాన్ని ఉపయోగించి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడంతో పాటు గ్రామీణ ప్రాంత పెత్తందారులు కాంట్రాక్టర్లకు మేలు జరిగే విధంగా బిల్లును తీసుకు రావడం ఆందోళనకరం. కోట్లాదిమంది రోజువారీ వ్యవసాయ పనులు చేసే కూలీలు పని కోసం మళ్లీ వలస బాట పట్టే పరిస్థితి నెలకొన్న పోతున్నది కేంద్ర ప్రభుత్వం యంత్రాలతో పనిచేసే పద్ధతిని అవసరాల ప్రతిపాదక మీద పనులు ఇచ్చే పద్ధతిని దీనిలో పేర్కొన్నది కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే నిధులు ఇస్తాం మిగతా డబ్బులు రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలి. వ్యవసాయ సీజన్ లో 60 రోజులు పనిని పెట్టకుండా బందు చేయాలని . కూలీలు పనిచేసే హక్కును హరించడమే తక్షణ ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా అం దోళన పోరాటా లు నిర్వహిస్త మన్నరు.

# జిల్లా స్థాయి ఆటలు పోటీలు ప్రారంభం



**నిజామాబాద్, విశాలభారతి:**

బోధన్ లోని పాండు ఫారం లో తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ప్రాంగణంలో మూడవ జోష్ జిల్లా స్థాయి క్రీడల మహోత్సవం ఘనంగా ప్రారంభం అయింది ఈ ప్రారంభోత్సవంలో ఈ ప్రారంభోత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రముఖ అతిథులు మరియు క్రీడా అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు ఈ కార్యక్రమం జాతీయ గీతంతో ప్రారంభమై పాల్గొనే జట్లు అద్భుతమైన మార్చ్ ఫాస్ట్ తో చేశారు అనంతరం ముఖ్యఅతిథి తులు ఏసీబీ బోధన్ పి శ్రీనివాస్ సార్ బోధన్ ఎమ్మార్వో విట్టాల్ ఎం ఈ ఓ ఏ నాగయ్య గారు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పాషా భాయ్ డి ఎం డబ్ల్యు ఓ కృష్ణవేణి విజిలెన్స్ ఆఫీసర జియా అహ్మద్ మరియు అమిదున్ ప్రజలను చేశారు అనంతరం క్రీడా ప్రమాణ స్వీకారం ద్వారా ఆటలలో నిష్పక్షపాత భావం క్రమశిక్షణ మరియు క్రీడా స్ఫూర్తి పాటించాలని నీ అబద్ధత విద్యార్థులు ప్రకటించారు ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం ఆరోగ్యం క్రమశిక్షణ మరియు జట్టు స్ఫూర్తి పెంపొందించడంలో క్రీడల పాత్ర ప్రశంసించారు ఈ సందర్భంలో సాంస్కృతిక ప్రదర్శనలు స్వాగత నృత్యాలు ఎంతగానో అలరించాయి ఈ క్రీడా మహోత్సవంలో 10 పాఠశాలలు పాల్గొంటున్నాయి మూడు రోజులపాటు జరిగే ఈ ఆటలలో ట్రాక్ ఫీల్ మరియు ఫీల్ ఈవెంట్స్ తో పాటు ఇండో ఔట్డోర్ గేమ్స్ లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు జిల్లా స్థాయి ప్రతిభావంతులను వెలికి తీసేందుకు ఈ క్రీడల ప్రాముఖ్యత విద్యార్థులు పెంపొందించేందుకు ఈ జోష్ క్రీడా మహోత్సవం ప్రధాన లక్ష్యంగా నిలుస్తుంది టేమ్రిస్ పాఠశాలలు బీద విద్యార్థులకు చదువు ఆహారం క్రీడలు తో నిరుపేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

# ప్రతి ఒక్కరు చదువుకుని ప్రయోజకులు కావాలి



**ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తోటమల్ల**

**చర్ల, విశాలభారతి:**

విద్యార్థులు విద్యనందుకొని ప్రయోజకులు కావాలని ఇప్పటి నుండే ఖచ్చితమైన ప్రణాళిక రూపొందించుకోవాలని చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి అన్నారు.రమణమూర్తి వెంకటరమణ దంపతుల ద్వితీయ కుమార్తె తోటమల్ల భవ్యశ్రీ జన్మదినం సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం నిలయ విద్యార్థులకు భోజన ఏర్పాట్లతో పాటు వాటర్ గీజర్, 50 కేజీల బియ్యం వితరణగా అందచేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమణమూర్తి విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడాను. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తాము ఏమి కావాలో చిన్ననాటి నుండే లక్ష్యాన్ని నిర్దేసించుకొని ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించవచ్చని అన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ తనకు ఎంతగానో ఆకట్టుకుందని అందుకే తమ కుమార్తె జన్మదినం సందర్భంగా వితరణలను అందచేసామన్నారు. వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ జన్మదినం, ఇతర శుభ,అశుభ కార్యక్రమాల సందర్భంగా డబ్బు వృదా చేయకుండా విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం అబినందనీయమని అన్నారు. వనవాసీ విద్యార్థులు శీతాకాలంలో చలికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి గీజర్ ను అందచేయడం అబినందనీయమని అన్నారు. సంస్ద ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్దిక సహకారం, ఇతర సౌకర్యాలను పొందదని కేవలం దాతల సహకారంతో నడుస్తుందని వెల్లడించారు.గిరిజనుల అభ్యున్నతి కొరకు సంస్ద దేశ వ్యాపితంగా విద్యార్ది నిలయాలను నిర్వహిస్తోందని తెలిపారు. వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ వనవాసీ విద్యార్థులకు దాతలు అందచేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాద్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యులు లవన్ కుమార్ రెడ్డి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, తోటమల్ల కృష్ణారావు, కొంగూరి సత్యం, చిట్టిమల్ల మురళీ పాల్గొన్నారు.

# అజీజ్ నగర్ మున్సిపాలిటీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



మొయినాబాద్, విశాలభారతి: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలభివృద్ధి సాధ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు ఆయన స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అంతర్గత రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే పరిశుభ్రత ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 90.40 లక్షల నిధులతో సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని చెప్పారు. అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి మంత్రులతో కలిసి పనిచేస్తుండడం రాష్ట్రానికే గర్వకారణమని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు గుర్తించి స్థానిక పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించారని అన్నారు. రానున్న ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగోల్ల అశోక్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఖజామోహిజుద్దీన్, కొత్త నరసింహరెడ్డి, కొత్త మాణిక్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సంధ్య శ్రీశైలం, వెంకట్ రెడ్డి, పట్నం రాంరెడ్డి, మక్బూల్, బేగరి రాజు, రాజగోపాల్ చారి, మడి మల్లారెడ్డి, కొండల్ రెడ్డి ,మల్లారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, డేవిడ్, అంతంగారి నరసింహ, చెంగలి వెంకట్ రెడ్డి, కుమ్మరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

- **డిసెంబర్ 21 వరకు జాతీయ మెగా లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి**
- **జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్, విశాలభారతి:** ఈ నెల 21 వరకు ఆదివారం రోజు వరకు జరగనున్న జాతీయ మెగా లోక్అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్షణికావేశంలో జరిగిన చిన్న తప్పులు, అనవసర వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి లోక్అదాలత్ ఒక ఉత్తమ వేదిక అని పేర్కొన్నారు. రాజీ కుదిరే అవకాశం ఉన్న అన్ని రకాల కేసుల్లో కక్షిదారులు పరస్పర అంగీకారంతో రాజీ పడవచ్చని తెలిపారు. న్యాయ ప్రక్రియల వల్ల కలిగే ఆర్థిక, మానసిక ఒత్తిడులను తగ్గించుకోవడంలో లోక్అదాలత్ ఎంతో ఉపయోగకరమని, రాజీ ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్లేనని జిల్లా ఎస్పీ అన్నారు. అనవసర గొడవలకు దూరంగా ఉండి, పరస్పర సహకారం, సౌహార్దంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కావున, ఈ నెల డిసెంబర్ 21 వరకు అంటే ఆదివారం నిర్వహించనున్న జాతీయ మెగా లోక్అదాలత్‌ను జిల్లా ప్రజలు, కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా విజ్ఞప్తి చేశారు.

# యాప్‌లో యూరియా బుకింగ్



**దేవరుప్పుల, విశాలభారతి:** దేవరప్పుల రైతు వేదిక లో రైతులకు అవగాహన సదస్సు ఎంఏఓ, హాజరైన రైతులకు యాప్ లో రైతు చేయవలసిన ముఖ్యమైన అంశాల, వారి సందేహాల గురించి వివరించడం జరిగింది. ఎంఏఓ మాట్లాడుతూ, రైతుకు ఇబ్బంది కాకుండా యూరియా దుకాణాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు, ఫోన్ నెంబర్ తప్పుగా ఉన్నవారు ఏఈఓతో సంప్రదించాలి, అని తెలిపారు.అనంతరం మండలం లో రైతులకు ఇబ్బంది కలగకుండా ఎంఆర్ఓ, ఎంపీడీవో లు తమ సిబంధిని దుకాణాలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

# నూతన ప్రజా ప్రతినిధులకు ఘన సత్కారం

**జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్**




**జనగామ, విశాలభారతి:** పెద్దమడూరు గ్రామంలో ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్ ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబర్లను బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు అందరూ ఐక్యంగా పనిచేయాలని, పిలుపునిచ్చారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారానికి నూతన పాలక వర్గం కృషి చేయాలని, సూచించారు. ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పారదర్శకమైన పాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొని నూతన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సర్పంచ్‌కి సన్మానం



**కోదాడ, విశాలాభారతి:** మునగాల మండలం, తాడ్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్, కోలిశెట్టి రాంబయమ్మ, బుచ్చి పాపయ్య కి, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు శాలువాతో సన్మానించి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నవంటి సంక్షేమ పథకాలను ప్రజలకు ప్రతి ఇంటికి అందేలా చూడాలని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రతి గ్రామాన్ని, అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. తాగునీరు పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాల్సిన బాధ్యత అన్నారు. ప్రజల ఆకాంక్ష లకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలతో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని తెలిపారు. పార్టీ, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోట ఆలీ బాబు, వల్లోజు శీను, జిల్లేపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

# తరచూగా డివైడర్లను ఢీకొంటున్న లారీలు




**అశ్వాపురం, విశాలభారతి:** మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు పనులలో భాగంగా మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్లను తరచుగా లారీలు ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నాయి. డివైడర్ వేసిన దగ్గర నుండి ఇప్పటివరకు లెక్కలేనని వాహనాలు ఢీకొన్నాయి. డివైడర్ కూడా ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఢీకొనడంతో పనికి పోయి అందవికారంగా తయారవుతుంది. శుక్రవారం రాత్రి కూడా ఓ లారీ ఎస్ కే టి ఫంక్షన్ హాల్ సమీపంలో డివైడర్ ను ఢీకొని లారీ ఎదరభాగం తీవ్రంగా మరమ్మత్తులకు గురైంది. దీని అంతటికి కారణం రోడ్డుపై గుంతలు ఉన్నాయన్న కారణంతో డివైడర్ సైడ్ నుంచి లారీలు వెళ్లడంతో ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆర్ అండ్ బి శాఖ అధికారుల అలసత్వం, రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ చేస్తున్న తీవ్రజాపం వలనే ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు పలువురు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిలిచిపోయిన రోడ్డు వెడల్పు పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గ్రూప్–3 సాధించిన ముష్టిబండ యువకుడు

**అశ్వరావుపేట, విశాలభారతి:**
కుటుంబ నేపథ్యం నుంచే విజయానికి బాటలు. పేదరికం, కష్టాలు అడ్డంకులు కాకుండా సంకల్ప బలంతో ముందుకు సాగితే విజయం తప్పకుండా వరిస్తుందనే సత్యానికి మరో ఉదాహరణగా ముష్టిబండ గ్రామానికి చెందిన ఒక యువకుడి జీవితం నిలిచింది. తల్లిదండ్రుల త్యాగం, స్వయంకృషితో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి గ్రామానికి గర్వకారణంగా మారిన ఈ యువకుడి ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికి చెందిన ఎంట్రు శ్రీనివాసరావు గ్రూప్-3 ఉద్యోగాన్ని సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. తండ్రి సూర్య నారాయణ, తల్లి రమణ దంపతులకు జన్మించిన శ్రీనివాసరావు చిన్ననాటి నుంచే ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదివారు. ఆయన కల ఇప్పుడు గ్రూప్-3 రూపంలో నెరవేరింది.




**తెలంగాణ గ్రూప్–3 ఫలితాలు విడుదల:**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TSPSC / TGPSC) గ్రూప్-III సేవల ఫలితాల జాబితాను అధికారికంగా విడుదల చేసింది. ఈ ఫలితాల్లో మొత్తం సుమారు 1,370 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. విడుదలైన జనరల్ ర్యాంక్ లిస్ట్ (GRL)లో ముష్టిబండ గ్రామానికి చెందిన ఎంట్రు శ్రీనివాసరావు పేరు చోటు దక్కించుకోవడం విశేషంగా మారింది. హాల్ టికెట్ నంబర్: 2296415671. అత్యంత పేద కుటుంబ నేపథ్యంతో ఎదిగిన శ్రీనివాసరావు విద్యాభ్యాసంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. అయినప్పటికీ ప్రతికూల పరిస్థితులకు లోనుకాకుండా పట్టుదలతో చదువును కొనసాగించాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, స్వయంకృషి ఆయనను విజయం దిశగా నడిపించాయి. కుటుంబ నేపథ్యాన్ని పరిశీలిస్తే తండ్రి సూర్య నారాయణ, తల్లి రమణ దంపతులు తమ ఇద్దరు కుమారులు శ్రీనివాసరావు, నవీన్‌లను ప్రయోజకులను చేయాలనే ఆశయంతో ఎండనక వానక కష్టపడి చదివించారు. రోజువారీ కూలీ పనులు చేస్తూ పిల్లల విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు. వారి కష్టానికి నేడు ఫలితం దక్కింది. గ్రూప్-3 ఫలితాల్లో విజయం సాధించడంతో ముష్టిబండ గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు శ్రీనివాసరావును ఘనంగా అభినందిస్తూ చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. పేద కుటుంబం నుంచి వచ్చి ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో శ్రీనివాస రావు గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచారని గ్రామ పెద్దలు తెలిపారు. కష్టపడి చదివితే ఏ లక్ష్యమైనా సాధ్యమేనని నిరూపించిన ఈ విజయం ముష్టిబండ గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ విజయంతో ఎంట్రు శ్రీనివాసరావు ముష్టిబండ గ్రామంతో పాటు దమ్మపేట మండలానికి గర్వకారణంగా నిలిచారు. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమ ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమేనని మరోసారి నిరూపించిన ఈ విజయం గ్రామ యువతకు దిశా నిర్దేశకంగా నిలిచింది. ఇలాంటి విజయాలు మరిన్ని యువతను ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహిస్తాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటా



**నిజామాబాద్, విశాలభారతి:** భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు అధైర్య పడవద్దని వారికి అండగా నేను ఉంటానని బా రస కార్యకర్తలకు నాయకులకు బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ భరోసా ఇచ్చారు. శుక్రవారం రోజున బోధన్ పట్టణంలోని తన స్వగృహంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో భరోసా కార్యకర్తలు సర్పంచులుగా పోటీ చేసి గెలుపొందిన వారికి వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారికి సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్రమ ఇసుక రావా నాకు బోధన్ అడ్డాగా మారిందని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాబోవు జిల్లా పరిషత్ మండల పరిషత్ ఎన్నికలలో తమ నాయకులు కార్యకర్తలు పోటీ చేసి విజయం సాధించి జిల్లా పరిషత్ పై జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన వారికి సైతం అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ యేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ , ఆయేషా ఫాతిమా భారత నాయకులు గిర్ధవార్ గంగారెడ్డి వెంకటేశ్వర్రావు దేశాయి. పెరిక రామకృష్ణ భారత సర్పంచ్గా గెలుపొందిన అభ్యర్థులు వార్డ్ మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు ఘన స్వాగతం



**నిజామాబాద్, విశాలభారతి:** తెలంగాణ భారతీయ జనతా పార్టీ రథసారథి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నిర్మల్ జిల్లా పర్యటనకు వెళ్తున్న సందర్భంగా ఆర్మూర్ వద్ద జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పూల బొక్కేన అందించి స్వాగతం పలికారు. నాయకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి స్రవంతి రెడ్డి , గంగారెడ్డి .శ్రీనివాస్ . పాలెపు రాజు కంచెటి గంగాధర్, వేణు, పట్టణ అధ్యక్షులు మందుల బాలు, తిరుపతి నాయక్, నర్సారెడ్డి, ప్రసన్న గౌడ్, కుమార్, అరుణ్ జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ పూర్ గ్రామ నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు

**తెలిపిన మద్ది లోకేష్ రెడ్డి**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్మెట్ :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మజీద్ పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా 291 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందిన మేడిపల్లి ప్రియ చంద్రశేఖర్, ఉప సర్పంచ్‌గా ఎన్నికైన వారాల గోవర్ధన్ రెడ్డి, అలాగే విజయం సాధించిన వార్డు సభ్యులకు మద్ది లోకేష్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మద్ది లోకేష్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి మజీద్ పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. నూతన ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు.

## సర్పంచ్ అభ్యర్థి మీట్టు నాయక్‌కు ఘన సన్మానం


**బట్టు మంజుల - మురళి నాయక్ దంపతులు**



**పాల్వంచ, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మహబూబుక తండా నూతన సర్పంచ్ అభ్యర్థిగా ఎంపికైన మీట్టు నాయక్ ని పాల్వంచ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు బట్టు మంజుల మరియు బిఆర్ఎస్ నాయకులు బట్టు మురళి నాయక్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభ్యర్థికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం బట్టు మంజుల మురళి నాయక్ దంపతులు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి ధ్యేయంగా నూతన అభ్యర్థి పని చేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి, మహబూబుక తండాను మండలంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని వారు కోరారు. రాబోయే ఎన్నికల్లో మీట్టు నాయక్ విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో కిషోర్ నాయక్,వీరు నాయక్, శ్రీను నాయక్, మంగీలాల్ నాయక్, వీరితో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి నూతన అభ్యర్థికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

- నిందితులను అదుపులోకి తీసుకున్న పాల్వంచ పోలీసులు
- పోలీసు విచారణలో విస్తుపోయే నిజాలు
- ప్రెస్ మీట్‌లో వెల్లడించిన పాల్వంచ డీఎస్పీ సతీష్



**పాల్వంచ: విశాలభారతి:** కొందరు మహిళలు మానవత్వాన్ని మరిచి కర్కశంగా ప్రవర్తిస్తున్నారు.కలిసి నూరేళ్ళు జీవితాలు పంచుకోవసిన జీవితాలు మూణ్ణాళ్లకే ముక్కలై పోతున్నాయి, అక్రమ సంబంధాలు పెట్టుకుని ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన సంఘటనలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఎంతమంది పోలీసులు, కోర్టులు ఉన్నకూడా ఇలాంటి సంఘటనలు అనేకంగా పునరావృతం అవుతున్నాయి.ఇలాంటి సంఘటనే పాల్వంచ లో వెలుగుచూసింది ఈ నెల 15 వ తేదీన జరిగిన పాల్వంచ టౌన్ వెంగళరావు కాలనీ కి చెందిన ధరవత్ హరినాద్, తండ్రి పేరు బీమ్లా నాయక్,వయస్సు (39),నివాసం వెంగళరావు కాలనీ, చెందిన వ్యక్తి అనుమానాస్పదంగా ఉరివేసుకొని మృతి చెందిన విషయంలో శుక్రవారం పాల్వంచ డీఎస్పీ సతీష్ ఆధ్వర్యంలో పోలిస్టేషన్లో విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఈ నెల 15.12.2025 తెల్లవారుజామున సుమారు 02:00 గంటల సమయంలో, తన ఇంటి వెనుక భాగంలో స్లాబ్ కింద ఉన్న హుక్‌కు చీరతో ఉరి వేసుకుని అనుమానాస్పదంగా మరణించగా,మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు,మృతుని భార్య శృతిలయ ములుగు జిల్లా, వాజేడు, వెంకటాపురం ఏరియాలో అటవీ శాఖలో బీట్ ఆఫీసర్‌గా ఉద్యోగం చేస్తోందిఅని.గతంలో ఆమె చర్ల ఏరియాలో డ్యూటీ చేస్తున్న సమయంలో,అదే ఏరియాకు చెందిన కౌశిక్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి,వారి మధ్య అక్రమ సంబంధం ఉన్నట్లు ఆరోపణ ఉందని ఈ విషయమై పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు జరిగినప్పటికీ,భార్య ప్రవర్తనలో మార్పు రాలేదని, తన కొడుకు మృతికి తన కోడలు అయిన శ్రుతిలయ కారణం అయిఉంటుంది అని ఫిర్యాదు ఇచ్చారన్నారు .అదే రోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా,విచారణలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయని తెలిపారు. మృతుని భార్య శృతిలయ ను విచారించగా పొంతనలేని సమాదానాలు చెప్పగా అనుమానంతో లోతుగా విచారణ చేపట్టగా విచారణలో ఇది హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించినట్లు గుర్తించామని అన్నారు.మృతుడు ధరవత్ హరినాద్ భార్య దరావత్ శ్రుతిలయ తన ప్రియుడు చర్లమండలం లోని లింగాపురం గ్రామానికి చెందిన కొండా కౌషిక్( విలేకరి )మరియు అతని స్నేహితులు చిన్నం మోహన్ చర్ల, దేగల భాను రాయన్నపేట,ఎటపాక కు చెందిన వారితో కలిసి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకుంది.మద్యం మత్తులో నిద్రిస్తున్న భర్తను గొంతు నులిమి హతమార్చి,తరువాత ఎవరికి అనుమానం రాకుండా ఇంటి వెనుక భాగంలో స్లాబ్ హుక్‌కు ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు సృష్టిచడం జరిగిందని వివరించారు. నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించుతున్నట్లు తెలిపారు.ఈ కరిక్రంలో సీఐ సతీష్ కుమార్,ఎస్సైలు ఎస్ హెచ్ ఓ సుమన్, జీవన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే మా ప్రధాన లక్ష్యం

**పిచేర్యాగడి తాండ సర్పంచ్ రామావత్ భీమి బాయి, వినోద్ కుమార్**



**జహీరాబాద్, విశాలభారతి:** ప్రజలకు సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యం అని పిచేర్యాగడి తాండ సర్పంచ్ రామావత్ భీమి బాయి, వినోద్ కుమార్ అన్నారు.శుక్రవారం పిచేర్యాగడి తాండ (ఎ) లో 5వ వార్డులో పాడైన బోరును రి బోర్ చేసి ప్రజలకు దాహన్ని తీర్చడానికి బోరును బాగు చేసి త్రాగు నీరు అందియడం జరుగుతుంది అని సర్పంచ్ రామావత్ భీమి బాయి,వినోద్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా స్థానిక వార్డు సభ్యులు రామావత్ నర్సిములు,రామావత్ లస్కర్,మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామావత్ మంగు,కాంగ్రెస్ నాయకులు నాగిశెట్టి,పరశురాం,లతో కలసి బోరును ప్రారంభిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల వల్లే నేడు తాండ ప్రజలు తమకు పట్టం కట్టి భారీ మెజారిటీతో గెలిపించి ప్రజలకు సేవ చేయడానికి అవకాశం ఇచ్చారన్నారు.ఈ సందర్భంగా స్థానిక తాండ ప్రజలు సర్పంచ్ రామావత్ భీమి బాయి, వినోద్ కుమార్,లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## గురుకుల విద్యార్థినిని అభినందించిన మంత్రి సురేఖ



**వరంగల్, విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థిని మహమ్మద్ అసియా ఇటీవల చెన్నైలో జరిగిన కరాటే పోటీలో గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్న విషయం తెలియడంతో... రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, తన పర్యటనలో భాగంగా శుక్రవారం సదరు హన్మకొండ మైనారిటీ విద్యా సంస్థకు వెళ్ళి అసియాను అభినందించారు. ఈ సందర్భంగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని అసియా, మంత్రి సురేఖకు చూపించి వివరాలు తెలిపారు. తమిళనాడులోని చెన్నై అక్టోబర్ 5వ తారీఖున జరిగిన కరాటే పోటీ ప్రదర్శనలో సుమారు మూడు వేల మంది కరాటే ఛాంపియన్లతో 17 మంది సమన్వయకర్తల మధ్య కేవలం 863 మంది మాత్రమే క్వాలిఫై అయినట్టు తెలిపారు. అయితే, తెలంగాణకు సంబంధించిన అసియా మైనారిటీ గురుకుల విద్యా సంస్థలో చదువుతుండటం విశేశమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరింత శిఖరాలకు వెళ్లాలని ఆశీర్వదించారు. అందుకోసం ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదించాలని మంత్రి సురేఖ ఆమెకు సూచించారు.

## పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన డిప్యూటీ మేయర్

- చేనేతకు మరింత ప్రోత్సాహం అవసరం
- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, విశాలభారతి:** బంజారాహిల్స్ రోడ్ నంబర్-1లోని లేబుల్స్ పాప్అప్ స్పేస్‌లో ఏర్పాటు చేసిన 'డి సన్స్ పటోలా ఆర్ట్స్' వస్త్ర ప్రదర్శనను జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విభిన్నమైన పటోలా ఆర్ట్ చీరలు, హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రాలను ఒకే వేదికపై ప్రదర్శించడం అభినందనీయమన్నారు. నేరుగా వీవర్ నుంచి వినియోగదారునికి ఉత్పత్తులు అందించే ఈ తరహా ప్రదర్శనలకు ప్రజలు మరింత మద్దతు ఇవ్వాలని కోరారు. టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి మాట్లాడుతూ, చేనేత అమ్మ చల్లని ఒడివంటిదని, ప్రతి ఒక్కరూ చేనేత దుస్తులను ధరించి నేత కార్మికులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. 'డి సన్స్ పటోలా ఆర్ట్స్' నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ ప్రదర్శన ఈ నెల 22వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇందులో పటాన్ పటోలా, బంధాని, బనారసి, పైథాని, కాశ్మీరీ, మహేశ్వరి, కాంచీపురం, గద్వాల్, లక్నోవి, అజ్రాక్ వంటి సంప్రదాయ చీరలు, సూట్లు, కుర్తీలు, డ్రెస్ మెటీరియల్, ఆభరణాలు, బెడ్‌షీట్లు తదితర ప్రత్యేక హ్యాండ్‌మేడ్ కలెక్షన్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. నేత కార్మికులకు మార్కెట్‌ను కల్పించడంతో పాటు చేనేత పరిశ్రమను బలోపేతం చేయడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యమని వారు తెలిపారు.

## నన్ను గెలిపించిన మీ ఋణం తీర్చుకుంటా

- పార్టీని గెలిపించిన ప్రజలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపిన పర్వతనేని
- సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ నెల 22వ తేదీకి వాయిదా

**అశ్వారావుపేట, విశాలభారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ నెల 22వ తేదీకి వాయిదా పడడంతో, కాంగ్రెస్ నాయకులు 5వ వార్డులో పర్యటిస్తూ గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ మాట్లాడుతూ, 5వ వార్డులో ఓటు వేసి గెలిపించ ప్రజలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతోనే ఈ విజయం సాధ్యమైందని, పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎప్పటికీ అవసరమని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ గుజ్జుల శ్రీనివాస్ మాట్లాడుతూ, "నన్ను గెలిపించిన మీ ఋణాన్ని తప్పకుండా తీర్చుకుంటాను" అని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టి కృషి అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ ప్రధాన సమస్యలైన త్రాగునీటి కొరత, ఇళ్ల సమస్య వంటి అంశాలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ గుజ్జుల శ్రీనివాస్ మరియు సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు.



## ప్రభుత్వ నిర్లక్ష్యమే మాదకద్రవ్యాల రవాణాకు కారణం




- భద్రాచలం పట్టణంలో గంజాయి అమ్మే వారిపై సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి?
- బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై ఎక్సైజ్ పోలీసు వారు కఠిన చర్యలు తీసుకోవాలి?
- ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది సాధన పల్లి సతీష్ డిమాండ్

**భద్రాచలం, విశాలభారతి:**
స్థానిక భద్రాచలం పట్టణం లో గల సిపిఐ డివిజన్ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది సాధన పల్లి సతీష్ పాల్గొని మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా పట్టణ శివారు కాలనీలలో గంజాయి తాగుతున్న బ్యాచ్లు ఎక్కువయ్యాయని అదే విధంగా పట్టణంలో బెల్ట్ షాప్ లు అధికంగా ఉన్నాయని వీటివల్ల యువత మద్యం మత్తులో మునిగిపోయి హత్యలు చేస్తున్నారని అన్నారు. అదే విధంగా ఇటీవల కాలంలో భద్రాచలంలో హత్యలు చేయడం ఎక్కువయ్యాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. మద్యం సేవించి నవాడు గంజాయి సేవించినా వారు ఏ విధంగా ఏ సమయంలో ఎక్కడ ప్రజలపై విరుచుకుపడతారు అని భద్రాచలం పట్టణంలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ బయటికి రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అని అన్నారు. భద్రాచలం పట్టణ పోలీసులు బృందాలుగా విడిపోయి శివారు కాలనీలలో గంజాయి మత్తుకి బానిసైన యువకులను గుర్తించి వారికి సరైనటువంటి కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లి దండ్రులను కూడా కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసు వారిని కోరారు. అదేవిధంగా హత్య చేసిన వారికి జిల్లా స్థాయిలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి త్వరగా విచారణ జరిపించి వారికి కఠినంగా శిక్ష పడేలా చూడాలని న్యాయస్థానాలను కోరారు. అధికారులు కాలనీలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతను గుర్తించి వారు చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా వారికి కౌన్సెలింగ్లు ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా అధికారులు కృషి చేయాలని కోరారు. పట్టణంలో అక్రమంగా బెల్ట్ షాపులు నడిపే వారిపై పోలీసులు ,ఎక్సైజ్ వారు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కొక్కిరేణి అశోక్ కుమార్, ఏ ఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నారపొంగు రమేష్ పట్టణ నాయకులు పసుపులేటి సాయి ఏఐవైఎఫ్ నాయకులు చీదరగడ్డ శేఖర్, క్రాంతి కుమార్ అభి ,మహేష్ భాస్కర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## అద్భుతమైన ఆరోగ్యం యోగ ద్వారా మాత్రమే సాధ్యం




- డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని విజయవంతం చేయండి
- ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ

**ఖమ్మం, విశాలభారతి:**
ఉచితమైన ధ్యానం, యోగా ద్వారా అద్భుతమైన ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందవచ్చని ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ధ్యాన దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటామన్నారు. అందులో భాగంగానే ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ధ్యానం, యోగ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆహ్వానించినట్లు తెలిపారు. డిసెంబర్ 21 సంవత్సరంలో అతి చిన్న పగలు, అతి పెద్ద రాత్రి కలిగిన రోజు అన్నారు. ఈ ప్రకృతి మార్పు మనకు అంతర్ముఖత, ఆత్మపరిశీలన, సమతుల్యత అనే విలువలను గుర్తు చేస్తుందన్నారు. ధ్యానం అనేది వేల సంవత్సరాల నాటి ప్రాచీన సాధన అని, ఇది మన మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఆలోచనలకు స్పష్టతనిస్తూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మనుషులు ఒత్తిడి, ఆందోళన, మానసిక అలసటతో బాధపడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ధ్యానం మనకు మనస్సు ప్రశాంతత, భావోద్వేగ నియంత్రణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అందిస్తుందన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవంను పురస్కరించుకుని ప్రజల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, ధ్యాన ప్రాముఖ్యతను విస్తృతంగా చాటి చెప్పడ మన్నారు. ధ్యానం ఏ మతానికి, కులానికి, దేశానికి పరిమితం కాదని, ఇది సర్వమానవీయ సాధన అన్నారు. ప్రతిరోజూ కొద్ది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా మన ఆలోచనలు శుద్ధమవుతాయి, జీవితం పట్ల దృష్టికోణం మారుతుందన్నారు. డిసెంబర్ 21న అనేక సంస్థలు, ఆశ్రమాలు, విద్యాసంస్థలు ధ్యాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, ఉపన్యాసాలు నిర్వహిస్తాయన్నారు. వ్యక్తిగత శాంతి ద్వారా కుటుంబ శాంతి, సమాజ శాంతి, చివరకు ప్రపంచ శాంతి సాధ్యమవుతుందనే సందేశాన్ని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. నిజమైన శాంతి బయట కాదు - మన అంతరంగంలోనే ఉందన్నారు. ధ్యానం మనకు ఆ అంతరంగ శాంతిని చేరువ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని జీవన భాగంగా మార్చుకుంటే ఆరోగ్యవంతమైన, శాంతియుతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ బాబు నాయక్, కోకన్వీనర్, పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ డైరెక్టర్ కాశిన ఆనంద్ ప్రసాద్, గురుదక్షిణ ఫౌండేషన్ సీతారాములు, రామచంద్ర మిషన్ వరలక్ష్మి, బ్రహ్మకుమారి రమాదేవి, గోదాదేవి పిరమిడ్ నిర్వాహకులు జంజీరాల వెంకట రాములు, పతాంజలి యోగ సెంటర్ కొదుమూరు సురేష్, సర్దార్ పటేల్ స్టేడియం మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు చావ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# భయంతో గదిలోనే ఉండిపోయా!

ఇండియన్ స్క్రీన్‌పై సూపర్ ఉమెన్ కాన్సెప్ట్‌తో వచ్చి అఖండ విజయాన్ని అందుకున్న సినిమా 'కొత్తలోక: చాప్టర్ 1'. కేవలం మౌత్ టాక్‌తోనే కాసుల వర్షం కురిపించిందీ సినిమా. దాదాపు ప్రపంచవ్యాప్తంగా 300కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అంతేకాదు, ఒక మలయాళ చిత్రానికి ఈ స్థాయి వసూళ్లు రావడం కూడా ఇదే ప్రథమం. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా అనుభవాలను నెమరువేసుకున్నది చిత్ర కథానాయిక కల్యాణి ప్రియదర్శన్. 'ఈ కథ వినగానే భయమేసింది. నేనేంటీ?.. సూపర్ ఉమెన్ ఏంటీ? నన్ను ఆ పాత్రలో జనం ఒప్పుకుంటారా? మనసు నిండా ఇవే ప్రశ్నలు. చేతిలో చెప్పుకోదగ్గ సినిమాలు లేవు. దాంతో ఇష్టం లేకపోయినా.. భయంతోనే ఒప్పుకున్నా. ఈ భయం నాకే కాదు, మా యూనిట్‌లో ఒకరిద్దరికి తప్ప అందరికీ ఉంది. దాంతో రిలీజ్ రోజున అనుభవించిన టెన్షన్ అంతాఇంతాకాదు. తొలి రివ్యూ వచ్చేంతవరకూ గదిలో నుంచి బయటకు రాలేదు. మేం ఎంత భయపడ్డామో అంత పాజిటివ్‌గా రివ్యూలొచ్చాయి. అవి చదవగానే మా అందోళనంతా పటాపంచలైపోయింది. మధ్యాహ్నం 3గంటలకు అందరం గదిలోంచి బయటకొచ్చి సంబరాలు చేసుకున్నాం' అంటూ గుర్తుచేసుకున్నది కథానాయిక కల్యాణి ప్రియదర్శన్.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.